# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 29, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



2లో...



# లబ్ధిదారుల వద్ద కానరాని గొర్రెలు

- మొదటి విడతలో 17 వేల యూనిట్ల పంపిణీ
- కొనసాగిన రీసైకిలింగ్ విధానం
- గొర్రెల పంపిణీలో అనేక అక్రమాలకు అప్పటి టీం పశువైద్య అధికారులే సూత్రదారులు
- ఎసిబి విచారణతో వెలుగులోకి రానున్న అక్రమాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టి మొదటి విడుత 17 వేల యూనిట్లు పంపిణీ చేసినట్లు పేర్కొనగా లబ్ధిదారుల వద్ద గొర్రెలు కనిపించడం లేదు. ఆ గొర్రెలనే రీసైకిలింగ్ చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. 2017 నుండి 2018 మధ్యలో మొదటి విడత గొర్రెల పంపిణీ జగిత్యాల జిల్లాలోని 18 మండలాల్లో 17 వేల యూనిట్లు పంపిణీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

2వ పేజీలో...


## ఆధ్యాత్మిక శోభ ఉట్టి పడేలా శివరాత్రి జాతర నిర్వహించాలి




2లో..

- ప్రత్యేక పాసుల విధానం రద్దు - ప్రత్యేక దర్శనానికి రూ.300 టికెట్ల జారీ
- జాతర సమన్వయ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త: మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఓపెన్ స్లాబ్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. మార్చి ఏడు నుంచి మార్చి తొమ్మిది వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను మంత్రి శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు.



2లో..

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

- విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త: ఇంటర్ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.

# విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

- పది పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు సాధించాలి
- కెజిబివిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త: విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవర్చేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని భూపతి పూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, కెజిబివి పరిసరాలను పరిశీలించారు.



2లో...

# రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మొదటి పేజి తురువాయి..

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం రాష్ట్ర బిసి, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయంలోకి చేరుకున్న మంత్రి పొన్నంకు, ప్రభుత్వ విప్ ఆదికి ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఒదించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# లబ్దిదారుల వద్ద కానరాని గొర్రెలు

మొదటి పేజి తురువాయి..

కాగా అప్పటి మండలాల్లో పనిచేస్తున్న టీం పశువైద్య అధికారులు గొర్రెల కొనుగోలు కార్యక్రమంలో భాగంగా పొదిలి, ప్రకాశం, మాచర్ల, కనిగిరి, కర్నూల్, ఉదయగిరి తదితర ప్రాంతాలకు వెళ్లి పొదిలిలో కుంకుమ రాములు, కనిగిరిలో కోటారెడ్డి అనే ఏరియా బ్రోకర్ల ద్వారా గొర్రెలను కొనుగోలు చేసినట్లు సమాచారం కొనుగోలు చేసిన గొర్రెలను జగిత్యాల జిల్లాకు తరలించి లబ్దిదారులకు అందజేసి వాటిని వెంటనే వేరే యూనిట్లకు మళ్లీ, మళ్లీ రీసైక్లింగ్ విధానంలో అందజేసినట్లు పలువురు లబ్దిదారులే పేర్కొనడం గమనార్హం. ఒక్క యూనిట్ గొర్రెలను ఆంధ్ర ప్రాంతంలో కొనుగోలు చేస్తే 6000 నుండి 10000 వరకు కమీషన్‌ను టీం లీడర్ పశువైద్యాధికార్లకు పలువురు బ్రోకర్ల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా మొదటి విడతలో గొర్రెల పంపిణీపై పలు అక్రమాలు జరగడంతో ఎసిబి విచారణ చేపడుతున్నట్లు తెలియడంతో జగిత్యాల జిల్లాలో జరిగిన అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి. ఇట్టి విషయమై జిల్లా పశువైద్యాధికారి కోటిచింతల వేణుగోపాలరావు సంప్రదించగా గతంలో పనిచేసిన అధికారులు మొదటి



విడతలో గొర్రెల పంపిణీ యూనిట్లు వివరాలను విడతలో గొర్రెల పంపిణీ యూనిట్లు వివరాలను కంప్యూటర్లు నమోదు చేయలేదని అట్టి వివరాలు మా దగ్గర ఎలాంటివి లేవని పేర్కొన్నారు.

# విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

మొదటి పేజి తురువాయి..

కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. 10వ తరగతి పరీక్షల సన్నద్ధతపై విద్యార్థులతో చర్చించారు. విద్యార్థుల జీవిత ఆశయాలు, కుటుంబ నేపథ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను తిలకించి ఒక్కో ప్రదర్శన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకుంటూ కలెక్టర్ వారి అవగాహనను పరిశీలటించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని కలెక్టర్ ప్రశంసించారు. తరగతి గదులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతాయని, విద్యార్థి దశ నుంచి ప్రతి అంశంపై మంచి అవగాహన పెంపొందించుకోవాలనికలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పకడ్బందీగా సన్నద్ధం కావాలని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ మంచి ఫలితాలను సాధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ప్రతి విషయంపై ప్రశ్నలు లేవనెత్తి రోజుకో కొత్త అంశాన్ని నేర్చుకోవడానికి ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాల



సాధన దిశగా కృషి చేయాలని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి ఎం.స్వరూప, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

మొదటి పేజి తురువాయి..

బుధవారం కరీంనగర్‌లోని బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గదుల్లో విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, మౌలిక వసతులు సక్రమంగా కల్పించారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలుసుకున్నారు. ఈ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 465 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, మొదటిరోజు 447 మంది పరీక్షకు హాజరయ్యారని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. 18 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులతోనూ కలెక్టర్ మాట్లాడారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ప్రతిభ చాటాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉండవద్దని, పకడ్బందీగా పరీక్షలు సాగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ చీఫ్ సూపరిండెంట్ ఫౌజియా, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### ఆధ్యాత్మిక శోభ ఉట్టి పడేలా

# శివరాత్రి జాతర నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..





భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర నిర్వహించాలి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని మంత్రి సూచించారు. పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా స్వామివారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. జాతర సందర్భంగా మార్చి 7 నుంచి 9 వరకు ఎక్కువ బస్సు సర్వీసులను వేములవాడకు నడపాలని, మహాలక్ష్మి పథకం నేపథ్యంలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉన్నందున అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మెనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని మంత్రి సూచించారు. ఆలయానికి సమీపంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలు, పొలాలను రైతుల సంపూర్ణ సహకారంతో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వేములవాడ పట్టణానికి వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చివేయాలని, రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని, రోడ్ల పక్కన ఉన్న బావులకు పెన్సింగ్‌లు ఏర్పాటుచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరా నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పందిళ్ల వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటుచేయాలని సూచించారు. జాతర సందర్భంగా గతంలో అందించే ప్రత్యేక పాసులను పూర్తి స్థాయిలో రద్దు చేస్తున్నామని, వాటి స్థానంలో ప్రత్యేక దర్శనానికి 300 టికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. బ్రేక్ దర్శనం, అభిషేకం, కుంకుమ పూజలు న్విహించేందుకు ఆలయంలో అందించే ప్రతి సేవకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో పొందు పర్చడం వంటివి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరను కట్టుదిట్టంగా పని చేసి విజయవంతంగా నిర్వహించాలని, ఆధ్యాత్మిక శోభ ఉట్టి పడే విధంగా వేములవాడ పట్టణాన్ని సన్నద్ధం చేయాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాజ్ జయంతి మాట్లాడుతూ మంత్రి, ప్రభుత్వ విప్ అందించిన సూచనలు పాటిస్తూ అధికారులు వివిధ శాఖల మధ్య ఉన్న చిన్న సమన్వయ లోపాలను పరిష్కరించుకొని పకడ్బందీగా జాతర నిర్వహించేందుకు ఖృషి చేయాలని ఆదేశించారు. వేములవాడ ఆలయ ప్రధాన అర్చకులు భీమ శంకరవర్మ మాట్లాడుతూ జాతర సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. మార్చి 7న రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ ఉంటుందని, 8 తెల్లవారుజామున 12గంటల నుంచి 2.30గంటల వరకు పుర జనులకు సర్వదర్శనం, తెల్లవారుజామున 2.30గంటల నుంచి ఉదయం 3.30గంటల వరకు ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులకు దర్శనం, ఉదయం 3.30 నుంచి 3.40గంటల వరకు మంగళ వాయిద్యాలతో ప్రదర్శన, ఉదయం 3.40 నుంచి 4.30గంటల వరకు సుప్రభాత సేవ, ఆలయ శుద్ధి, ఉదయం 4.30గంటల నుంచి 6 గంటల వరకు ప్రాత కాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం ఉంటుందని, అదేవిధంగా తదితర కార్యక్రమాలను మార్చి 8 నుంచి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సమావేశం అనంతరం దేవాలయ ప్రాంగణం, పరిసరాలు పరిశీలించి, దైవ దర్శనం చేసుకున్నారు. సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఎస్పీ నాగేంద్ర చారి, ఈవో కృష్ణ ప్రసాద్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్థానికులు, పాత్రికేయులు తదితరులున్నారు.

# అందరిని కలుపుకొని ముందుకెళ్తా

## నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

## జగిత్యాల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా

## జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని ముందుకెళ్తానని,జగిత్యాల పట్టణ అభివృద్ధికి పాటుపడుతానని నూతనంగా ఎన్నికైన జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ పేర్కొన్నారు.చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలోకి వెళ్లారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,తాటిపర్తి రాంచంద్రరెడ్డిలను వారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జ్యోతి మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొని ఓటు వేసిన వారందరికీ నా ధన్యవాదాలు పార్టీలకు అతీతంగా అందరు నాకు ఓటు వేశారు.ఈ అవకాశం కలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ నాయకులు పూలమాల శాలువాలతో సన్మానించారు.

# జగిత్యాల కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మున్సిపల్ చైర్మన్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణ మున్సిపల్ నూతన చైర్‌పర్సన్‌గా అడువాల జ్యోతి ఎన్నికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం చైర్‌పర్సన్‌ను సన్మానించిన కలెక్టర్,పాల్గొన్న కౌన్సిలర్స్,తదితరులు.

# కిసాన్ సంఘీభావ ర్యాలీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

మధ్యాహ్నం 12 గంటలకు ఎల్‌బి స్టేడియం నుండి మొదలై నక్లెస్ రోడ్డులో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వరకు జరిగిన కిసాన్ సంఘీభావ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస మద్దతు ధరకు చట్ట బద్దత కల్పించాలని కోరారు.అనంతరం డిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.ఈ ర్యాలీలో తెలంగాణ నలుమూలల నుండి రైతులు,ప్రజాస్వామిక వాదులు,కార్మిక పాల్గొన్నారు.

# జగిత్యాల రూరల్ మండలం ఎంపిపిగా మహేష్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండల ఎంపిపిగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన నర్సింగాపూర్ ఎంపిటిసి మంగలారపు మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మదన్‌మోహన్ ప్రకటించారు.

# జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషను కలిసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.బుధవారం జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక కొరకు జరిగిన సమావేశంలో బిఆర్ఎస్‌పార్టీకి చెందిన కౌన్సిలర్లు 29 మందికి పార్టీ ఆదేశం ప్రకారంగా బిఆర్ఎస్ పార్టీ సూచించిన అభ్యర్థికి ఓటు వేయాలని తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లుకు పార్టీ విప్ జారీ చేయడం జరిగిందని,ఎన్నిక సందర్భంగా రిటర్నింగ్ అధికారి కౌన్సిలర్ అందరికీ విప్ విషయాన్ని తెలియజేస్తూ,విప్ దిక్కరించినచో కౌన్సిలర్ పదవి కోల్పోతారని తెలిపారు.విప్ దిక్కరించిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అందరినీ తొలగిస్తూ అనర్హత కలిగిన కౌన్సిలర్ ద్వారా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

# ఎమ్మెల్యే,జెడ్పి చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిపి మహేష్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండల ఎంపిపిగా ఎన్నికైన మంగళారపు మహేష్ ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌లను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలువగా ఎంపిపినిసన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, జెడ్పిచైర్‌పర్సన్‌లు. వెంట ప్యాక్స్ చైర్మన్‌లు మహిపాల్‌రెడ్డి, సందీప్‌రావు, ఎంపిటిసిలు అరే సౌజన్యతిరుపతి,లక్ష్మిశంకర్,సురేంధర్‌రెడ్డి,రెడ్డి రత్న రవి,స్వప్న,శ్రీనివాస్,బుపెల్లి శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు జావేద్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**పెగడపల్లి - ప్రభాతవార్త :**

ఆరు గ్యారంటి పథకాల్లో మరో రెండు పథకాలు ఆమలులోకి తీసుకవచ్చిన సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, పట్టబద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, చాట్ల భాస్కర్, సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, పరుషోత్తం అనీల్‌గౌడ్, కడారి తిరుపతి, చెట్ల కిషన్, తోట మల్లేశం, మద్దెల సుధీర్, సురకంటి సత్తిరెడ్డి, అమిరిశెట్టి లక్ష్మీనారయణ, కట్ల సత్తయ్య, పులకం జలపతి, గండ్ర వెంకట్ రావు, కుంచె రాజేంధర్, ఇస్లావత్ రవినాయక్, కట్ల శ్రీనివాస్, నీరటి రాజేంధర్, మెతుకు విష్ణు, దీకొండ మహేంధర్, సుంకె దుర్గప్రసాద్, ఎల్లయ్య, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# తండ్రిపై కత్తితో తనయుడి దాడి



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

కుటుంబ కలహాలతో కన్న తండ్రిపై కత్తితో తనయుడు దాడి చేసిన ఘటన బుధవారం మెట్‌పల్లిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...మెట్‌పల్లిలోని ఆరపేటకు చెందిన అక్బర్‌ఖాన్ భార్య మనస్పర్థలతో తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. కాగా తన భార్య తనకు కావాలని అక్బర్ ఖాన్ బుధవారం తల్లిదండ్రులపై గొడవకు దిగాడు. తల్లిని కత్తితో పొడిచే క్రమంలో తండ్రి రిజ్వాన్‌ఖాన్ అడ్డురావడంతో కడుపులో రిజ్వాన్‌ఖాన్‌కు తీవ్రగాయమవ్వగా...బాధితుడిని చికిత్స నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి కుమారుడు జుబైర్‌ఖాన్ ఫిర్యాదు మేరకు అక్బర్‌ఖాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

# చొప్పదండి ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మెట్‌పల్లిలో ప్రైవేట్ కార్యక్రమంకు హాజరైన తరుణంలో ఆయనకు పట్టణంలోని జువ్వాడి భవన్‌లో కాంగ్రెస్ నాయకులు బుధవారం చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్ అంజిరెడ్డి, కౌన్సిలర్ మర్రి సహదేవ్, చర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, మార్గం గంగాధర్, పిప్పెర రాజేష్, జెట్టి లక్ష్మన్, కొమ్ముల సంతోష్‌రెడ్డి, పొట్ట ప్రేమ్, ఆడెపు రమణ, బొడ్ల ఆనంద్, షకీల్, జాజాల రాజగోపాల్ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు ఎన్నికలు ఎందుకు జరపడం లేదు

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

సర్పంచుల పదవి కాలం అయిపోయిన ఎన్నికలు ఎందుకు జరపడం లేదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌లు 29 మందికి పార్టీ విప్ జారీ చేయడం జరిగిందని,9 మంది కౌన్సిలర్లు పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేశారని,విప్ దిక్కరిస్తే కౌన్సిలర్ పదవి పోతుందని, జీవన్‌రెడ్డి అధికారాన్ని ఉపయోగించి అధికారులపై ఒత్తిడి తెచ్చి విప్ నుండి కాపాడే ప్రయత్నం చేయవద్దు అని కోరుతున్నానన్నారు. ఒల్లెం మల్లేశం,మాజీ ఎంపిపి రాజేంద్రప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సమిండ్ల శ్రీనివాస్,కౌన్సిలర్‌లు ఆవారి శివకేసరి బాబు,కుసరి అనిల్,కూతురురాజేష్,కోరే గంగమల్లు,బొడ్లా జగదీష్,ఎంపిటిసి సురేందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్‌పిహెచ్‌ఎస్ లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం జడ్‌పిహెచ్‌ఎస్ ఓదెల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి. పద్మ అధ్యక్షతన జాతీయ వైజ్ఞానిక దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహశీల్దార్ బి. యాకన్న పాల్గొని వేడుకలను ప్రారంభించి మొదటిగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజల్వన చేశారు. నేషనల్ గ్రీన్ కోర్ టిం ను ఏర్పాటు చేసి విద్యార్థులను లోగోస్ క్యాప్స్‌తో అలంకరించారు. పాఠశాలలో బయాలజీ, ఫిజికల్ సైన్స్ ల్యాబ్ లను ప్రారంభించారు. సైన్స్‌లో విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన ఎగ్జిబిట్లను చూసి అభినందించి వారిని ప్రోత్సహించారు. పోషకాల చెట్టు గుండే రక్తప్రసరణ మార్గాలు, మురికి నీటిని శుభ్రం చేసే విధానం ప్రత్యక్షంగా చూశారు. జీవశాస్త్ర ఉపాధ్యాయులు ప్రదర్శించిన మేక గుండె ఊపిరితిత్తులు, మూత్రపిండాలు డిసెక్షన్ చేసిన విధానాన్ని చూసి ప్రోత్సహించారు. అనంతరం వివిధ ఎగ్జిబిట్‌లను తిలకించారు. టెలిస్కోప్ ద్వారా వస్తువులను చూసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన వక్తృతం సైన్స్ విషయాలపై క్విజ్, ఉత్తమ ఎగ్జిబిట్లకు బహుమతులు అందజేశారు. తహశీల్దార్ యాకన్న మాట్లాడుతూ... అందరూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత పొందాలని



తెలిపారు. విద్యార్థులు విటమిన్స్ పై స్క్రిప్ట్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ నూతన కమిటి

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ కమిటిని నియమించడం జరిగింది. ఓదెల మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు, ఓదెల మండల ఇంచార్జీ దాసరి కిషన్ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గ్రామశాఖ అధ్యక్షులుగా మారేపల్లి తిరుపతి, ప్రధాన



కార్యదర్శి అంబాల రమేష్, ఉపాధ్యక్షులు ఆరెపల్లి రామస్వామి, కార్యదర్శి తిప్పారపు రవి, కోశాధికారి ఆరేపల్లి రాజు, ప్రచార కార్యదర్శి ఆరెపల్లి కొమురయ్య, సభ్యులుగా ఆరెపల్లి సదయ్య, ఆరెపల్లి సంపత్, తిప్పారపు రమేష్, తిప్పారపు సంపత్, ఆరెపల్లి తిరుపతి, ఆరెపల్లి సారయ్య, ఆరెపల్లి కిట్టు, తిప్పారపు శ్రీను, ఆరెపల్లి అశోక్, తిప్పారపు రాజయ్య, వడ్డేపల్లి రమేష్, అంబాల రాజ్‌కుమార్, ఆరెపల్లి రమేష్ లను నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా మాదిగల హక్కుల కొరకై పోరాటానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచర్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజ్ఞాన దినోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

సివి రామన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పలు పాఠశాలల్లో విజ్ఞాన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్ట ణంలోని విశ్వశాంతి, సాయిజీనియస్, గౌతమ్ మాడల్, నవజ్యోతి, కేరళ హైస్కూల్స్ ల్లో విద్యా ర్థులు ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణంలోని



నవజ్యోతి స్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, కేరళా హైస్కూల్ ఎస్సై కిరణ్‌కుమార్ ప్రదర్శనలు చూసి, వాటిపై విద్యార్థుల నుండి వివరణలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన, ఆసక్తి కల్పించి తద్వారా వారిలో సైన్స్‌లో ప్రయోగాలు చేసేలా ఉపయోగపడుతుందన్నారు. సివి.రామన్‌కు 1930లోనోబెల్ అవార్డు లభించిందని, అందుకే ఆయన పేర 1987లో కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ రోజునే ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుతూ విద్యా బుద్దులు నేర్పిన గురువులను సత్కరించుకోవడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల కరస్పాండెంట్స్ బ్రహ్మన్నగారి శంకర్‌శర్మ, చౌకి రమేష్, ఎంఏ.గఫార్, సుజాత సుకుమార్, సెలీనాబారీ, బారీలు పాల్గొన్నారు.

# ఘనంగా హన్మాన్ చాలీసా పారాయణం



**కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త**

పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో 11మంగళవారముల నుండి జరుగుతున్న నిర్వహిస్తున్న "హన్మాన్ చాలీసా పారాయణం" మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం స్వామి వారి మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం, మాన్యసుక్త హవనం చేపట్టి, సాయంత్రం హన్మాన్ చాలీసా పారాయణం జగిత్యాలకు చెందిన నరేంద్రశర్మ పర్యవేక్షణలో చేపట్టారు. ఈ పారాయణంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్, శ్రీధర్, శ్రీకాంత్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ య్య, భక్తులు గుంటుక జ్ఞానేవ్వర్, గాండ్లోజి రాజయ్య, అన్నం హరీష్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# గౌడ సంఘ పాలక మండలి నామినేషన్లు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘ అధ్వర్యంలో పాలక మండలి అధ్యక్ష ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేశారు.కాగా బుధవారం రోజున ఎన్నికల అధికారులు ఎ.మల్లేశం, ఎన్.అశోక్ కుమార్‌లకు నామినేషన్ పత్రాలను గౌడ సంఘ సభ్యులు అందజేశారు.ఈమేరకు 16 నామినేషన్ దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్,సత్యనారాయణ, నరేష్,లింగం, లక్ష్మినారాయణ,రమేష్,గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆశ్లేష బలిపూజ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని సత్యఅభయాంజనేయస్వామి ఆలయంలో అర్చకులు పాలెపు రాముశర్మ వైధిక నిర్వాహణలో మానసా దేవీ విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా రెండవ రోజు ఆశ్లేష బలిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవచనం, పల పుష్పాది వాసం, స్థాపిత దేవతాహవనంతో పాటూ పలు పూజలు చేపట్టారు. ఈ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ సమావేశం



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మెడికల్ సిబ్బంది, అంగన్‌వాడీలను సమన్వయం చేస్తూ మెడికల్ ఆఫీసర్ , హెల్త్ సూపర్‌వైజర్స్, మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అనీల్, సూపర్‌వైజర్ ధనుంజయ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని వినతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని గోదాం ఏరియాలోని ఆర్డీవో కార్యాలయం వద్ద రహదారిపై అక్రమంగా రోడ్డుకు అడ్డగా నిర్మాణం చేపడుతున్నారని అట్టి నిర్మాణ పనులను ఆపాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ తిరుపతి, ఆర్డీవోకు కాలనీ వాసులు వినతిపత్రం అంజదేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారిపై అక్రమ నిర్మాణం చేపట్టడంతో రోడ్డు మూసుకుపోతుందని, ఆ దారిలో నడిచే వారికి, రోడ్డు చుట్టు పక్కల ఉన్న వారు రహదారికి వెళ్లాలంటే చుట్టు తిరిగిపోవాల్సి ఉంటుందన్నారు. ఇట్టి అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కాలనీ వాసులు చిలువేరి విద్యాసాగర్, నారాయణ, మీనయ్య, వినోద్, లక్ష్మీ , రవిలతో పాటూ పలువురు పాల్గొన్నారు.

## వెండి పతకంతో సత్తా చాటిన సోషల్ వెల్ఫేర్ విద్యార్థి

**కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త**

జార్ఖండ్ రాష్ట్రంలో జరిగిన 67వ నేషనల్ స్కూల్ ఖోఖో క్రీడా పోటీల్లో పట్టణంలోని సోషల వెల్ఫేర్ బాలుర పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి గుగులోతు వినాయక్ సత్తా చాటి వెండి పతకం సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంక్షేమ గురుకులాలు విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతూ వారి అభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. విద్యార్థులు విద్యతో పాటూ క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలత, పీఈటీలు అజ య్, ప్రణయ్, ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా బుధవారం రోజున ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు 95.5 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. జిల్లావ్యాప్తంగా 7270 మందికి గాను 6945 మంది పరీక్షలకు హాజరయ్యారని,325 మంది ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు.పరీక్షలు




సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న కాలేజిలలో కొత్త బస్టాండ్ వద్ద గల ఆల్ఫోర్స్,పాత బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు)లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి నారాయణ,తహశీల్దార్ రామ్మోహన్‌లు ఉన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో సైన్స్ ఫెయిర్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణనగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో సైన్స్ ఫెయిర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సైన్స్ ఫెయిర్‌లో ప్రైమరీ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని అనేక నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ మాట్లాడుతూ ఈ సైన్స్ ఫెయిర్ వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని అనంత విశ్వం గురించి శోధించేది మన పాఠశాల విద్యార్థులే కావాలని దేశం గర్వపడేలాగా ఎదగాలని ఇందుకోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకారం తీసుకోవాలని అభిప్రాయ పడ్డారు. ఈ సైన్స్ ఫేర్ వలన విద్యార్థులతో సృజనాత్మకత మెరుగుపడుతుంది.విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిశోధనలో పాల్గొని అద్భుతాలను సాధిస్తూ ఉండాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డీన్ శ్రీనివాస్,సిబ్యాచ్ ఇంచార్జ్ వంశీకృష్ణ,ప్రైమరీ ఇంచార్జ్ శ్రీనిజ,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తదితరులు అభిప్రాయపడ్డారు.

# జగిత్యాల వార్త



## ఎన్ఎస్‌యూఐ జగిత్యాల పట్టణాధ్యాక్షులుగా భార్గవ్

### నియామకపత్రం అందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఎన్ఎస్‌యూఐ జగిత్యాల పట్టణ అధ్యక్షునిగా చెట్టే భార్గవ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకపత్రాన్ని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన రెడ్డి అందించారు.ఈ సందర్భంగా భార్గవ్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సన్మానించారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృసి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు,టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు ముంజాల రఘువీర్‌గౌడ్,యూత్ నాయకులు ముద్దశాని అజయ్,కాటిపెల్లి రాజశేఖర్,డబ్బు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరీ 28 నుండి మార్చి 19 వరకు నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో బుధవారం ఇంటర్‌పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి.ప్రభుత్వ ఆదేశాలను పరీక్షల నిర్వహణ సిబ్బంది పకడ్బంధీగా అమలు చేశారు.పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థిని,విద్యార్థులను పరీక్షల నిర్వహణ సిబ్బంది తనిఖీలు చేపట్టి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.289 మంది విద్యార్థులకు గాను 285 మంది హాజరయ్యారు.4 గురు విద్యార్థులు పరీక్షలకు గౌర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం నిర్వహణాధికారి ఎనుగుల మల్లయ్య తెలిపారు.పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.పరీక్ష కేంద్రానికి సమీపంలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసివేయించారు.పరీక్ష కేంద్రానికి మోబైల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించలేదు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.నూతన ఆవిష్కరణలతో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.మొత్తం 50 మందికిపైగా విద్యార్థులు ఎగ్జిబిట్లు ప్రదర్శించగా పంటల రక్షణ అలారం రూపొందించిన బండి సంజయ్ మొదటి బహుమతి,జెసిబి రూపొందించిన మణిచందన్ ద్వితీయ బహుమతి,నిరుపయోగ నీటి యాజమాన్య పద్ధతికి స్నితిక,రిషిక తృతీయ బహుమతులు సాధించారు. చిన్న తనం నుండే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకొని భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలు చెయ్యాలని ప్రిన్సిపల్ ఈరవేని రాజ్‌కుమార్ ఆకాంక్షించారు. సైన్స్ దినోత్సవ వేడుక లలో గైడ్ టీచర్స్, అరుణ్, కిరణ్,నయనాల పెద్దన్న, రమాదేవి, రవికుమార్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కళ్యాణి అకాడమిక్ పాఠశాలలో సైన్స్‌డే వేడుకలు

**బుగ్గారం,ప్రభాతవార్త :**



బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి అకాడమిక్ పాఠశాలలో బుధవారం రోజు ఘనంగా సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ దూడ జీవన్ మాట్లాడుతూ ఒక దేశం బాగుపడాలంటే సాంకేతికంగా విజ్ఞాన పరంగా ఆ దేశం ఎలా ఉందో తెలిస్తే చాలు అన్నారు.ఒక దేశ అభివృద్ధి సైన్స్ అండ్ టెక్నాలజీ మీద ఆధారపడి ఉంటుందని తెలియజేశారు.ప్రతి సంవత్సరం ఫిబ్రవరీ 28న సర్ సివి రామన్ బర్త్‌డే సందర్భంగా దేశ నలుమూలల సైన్స్ డే,సైన్స్ ఎగ్జిబిషన్,సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన ఆక్టివిటీస్‌ను అవి తయారుచేసిన విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు

**ధర్మపురి,ప్రభాతవార్త :**

ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ దినోత్సవ వేడుకల్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని దొంతాపూర్,దోనూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో సివి రామన్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.విద్యార్థిని,విద్యార్థులు పలు సైన్స్‌కు సంబందించి పలు అంశాలపై ప్రదర్శనలు రూపొందించి పాఠశాల ఆవరణలో ప్రదర్శించగా,ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని తిలకించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు వినూత్నంగా ఆలోచిస్తూ సాంకేతిక రంగంలో ఉన్నత విజయాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు.



## ఘనంగా ఎల్లమ్మ బోనాలు



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

రేణుక ఎల్లమ్మ బోనాలలో భాగంగా గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామంలో బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు నిర్వహించారు.డప్పు చప్పుళ్లతో మహిళలు బోనం కుండలు నెత్తిన ఎత్తుకొని ఊరేగింపు నిర్వహించారు.ఎల్లమ్మ గుడి వద్దకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం ఆదిశక్తి రేణుక ఎల్లమ్మ సత్యమాజమద్గ్నముని రాజుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అందరినీ చల్లంగా చూడాలి తల్లి అని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్ష,ఉపాద్యాక్షులు దాసరి గంగయ్య,గుండి చిన్న కొమురయ్య,గుండి గంగయ్య,గరువందు కనకయ్య,తాండ్ర చెన్నయ్య,గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాదిగ రాజకీయ పోరాట సమితి మండల కమిటీ ఎన్నిక

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిఎస్ రమేష్‌కుమార్ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెవులమద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కమిటీ, అధ్యక్ష,కార్యదర్శులుగా చెవులమద్ది సంతోష్‌తేజ,నక్క చైతన్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ మాదిగల చిరకాల లక్ష్యం వర్గీకరణ కొరకై అహర్నిశలు కష్టపడతామని,అదే విధంగా మాదిగలు రాజకీయంగా ఉన్నతస్థాయిలో ఎదుగుదలకై ఈ యొక్క సంఘం కృషిచేస్తుందని అన్నారు.నూతన అధ్యక్షులు చెవులమద్ది సంతోష్‌తేజ మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర్, అంజయ్య, అనిల్,అశోక్, రాజేష్,రమేష్, అనిల్,గంగాధర్, నిశాంత్, శేఖర్, రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును కబ్జా చేసి షెడ్ నిర్మాణం

**తొలగించిన జిపి సిబ్బంది**
**వాగ్వివాదానికి దిగిన సదరు వ్యక్తి**
**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన జిపి అధికారులు**

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆకువారి ఘనపూర్ మెయిన్ రోడ్డు పక్కన వల్ల శ్రీను మరియు పింగిళి లక్ష్మీ కుమారిల ఇళ్ల మధ్యగల 20 అడుగుల రోడ్డును మండల కేంద్రానికి చెందిన వావిలాల స్వామి మంగళవారం రాత్రి సిమెంట్ ఫిల్లర్లతో రేకుల షెడ్ నిర్మించి రోడ్డుకు



ఆక్రమించడం జరిగింది. ఇట్టి సమాచారం తెలిసిన గ్రామ పంచాయతీ అధికారులు బుధవారం ఉదయం సందర్శించి వారి సిబ్బందితో షెడ్‌ను తొలగిస్తుండగా, అక్కడకు చేరుకున్న స్వామి వారితో వాగ్వివాదానికి దిగా మీకు ఈ స్థలానికి సంబంధం లేదు. రెవెన్యూశాఖకు సంబంధించిందని వాదన చేస్తూ వారిపై ఎస్సీ అట్రాసిటీ కేసు పెడతానని గొడవ చేయగా, వెనుదిరిగిన గ్రామ పంచాయతీ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో స్వామిపై చట్ట రిత్యా చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. అనంతరం తహసీల్దార్‌కు, ఎంపిడివోకు ఇట్టి విషయమై ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలోనే ఈ రోడ్డును సీసీరోడ్డుగా నిర్మాణం చేపట్టేందుకు గ్రామ పంచాయతీ నుండి నిధులు మంజూరైయ్యాయని, త్వరలో రోడ్డు పనులు ప్రారంభించనుండగా, ఈ రోడ్డు అక్రమణకు గురికావడంతో పలువురు సందిగ్ధంలో ఉన్నారు. ఏది ఏమైనా ప్రజలకు ఉపయోగపడే రోడ్డుపై నిర్మాణం చేపట్టిన షెడ్‌ను తొలగించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# ములుగు వార్త



## టైటిల్. కాంగ్రెసోళ్లు చరిత్ర తెలుసుకోని మాట్లాడాలె

ఆత్మకూరు.ఫిబ్రవరి,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాముడి గురించి మాట్లాడె ముందు శ్రీరాముడి చరిత్ర తెలుసుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి సదానంధం మాట్లాడుతూ,మంత్రి పొన్నం ప్రభాకర్ రాముడి పుట్టుక పై వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో వంగర గ్రామంలో బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్రపై కాంగ్రెస్ గూండాలు బిజెపి కార్యకర్తలపై దాడి చేయడం తము తీవ్రంగా ఖండిస్తున్నామని,బండి సంజయ్ యాత్రతో కాంగ్రెస్ పార్టీకి వణుకు పుడుతుందని,ప్రజాహిత యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,శ్రీకాంత్‌రెడ్డి,వంగల బుచ్చిరెడ్డి. బయ్య పైడి,మహిళ నాయకురాలు శ్రీలత పాల్గొన్నారు.

# చల్లంగా చూస్తే .. మీ దీవెనలు మాకే..

**-మేడారంలోని సమ్మక్క గుడిలో పూజారులు మొక్కులు**
**-కన్నెపెల్లి సారలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**
**-పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహణ**

మేడారం, ప్రభాతవార్త :

సల్లంగా చూడు తల్లి ... చల్లంగా చూస్తే మీ దీవెనలు మాకే .. మళ్ళీ వచ్చే జాతరకు అందరం ఆరోగ్యంగా ఉండాలి అని పూజార్లంతా సమ్మక్క సారలమ్మల దేవతలకు మొక్కులు సమర్పించారు. మహాజాతర అనంతరం బుధవారం రోజున మేడారం కన్నెపెల్లిలో తిరుగుపండుగను ఎంతో వైభవంగా నిర్వహించారు. మేడారంలోని సమ్మక్క గుడి, కన్నెపెల్లిలో సారలమ్మ ఆలయాన్ని శుభ్రం చేశారు. మహిళలు సందర్శించి పసుపు, కుంకుమలతో అలంకరించారు. మేడారంలోని ప్రధాన పూజారి మునేందర్ ఇంటి నుండి మహిళలు మంగళహారతులు పట్టుకుని దేవుని ఆలయాలకు పయనమై డోలువాయిద్యాలతో చేరుకున్నారు. గుడులలో గుడి ముందట ముగ్గులతో అలంకరించారు. గుడులలో పూజారులు ప్రత్యేక మొక్కులు, సమ్మక్క పూజారులు గుడికి చేరుకుని పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి కొబ్బరి బెల్లం పెట్టి నైవేద్యాన్ని సమర్పించారు. మహాజాతరలో ఏమైనా తప్పు ఒప్పులు జరిగినట్లు అయితే క్షమించమని వేడుకున్నారు. మళ్ళీ వచ్చే మహాజాతర వరకు అందరిని చల్లంగా చూడాలని వేడుకున్నారు. అదేవిదంగా కన్నెపెల్లిలో సారలమ్మ గుడిలో ప్రధాన పూజారి కాక సారమ్మ ఆధ్వర్యంలో పూజారులు కిరణ్, శ్యాం, కాక అమృత, కాక వెంకన్న, పూజారులు, మహిళలు, గ్రామస్తులు, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారులు మునేందర్, కొక్కెర కృష్ణ, రమేష్, పాపారావు, వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్‌కుమార్, బోజారావు, జనార్ధన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

-మేడారం, కన్నెపల్లి గ్రామాలలో వైభవంగా పండుగ

మేడారం, కన్నెపల్లి గ్రామాలలో అత్యంత వైభవంగా తిరిగుపండుగను నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా పండుగ నిర్వహించడం కొత్తదనాన్ని సంతరించుకుంది. గతంలో ప్రధాన పూజారులు మాత్రమే ఆలయంలో మొక్కులు సమర్పించేది. యాటను బలించి ఇంటింట మాంసాన్ని వండుకుని తినేది. అలాంటిది ఈ సారి మహాజాతర అనంతరం తిరుగు పండుగ రోజున సమ్మక్క పూజారులు 10 మంది సారలమ్మ పూజారులు ఐదుగురు ప్రతి ఇంటి నుండి మేకను మొక్కులుగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పూజార్ల ఇండ్లలోని ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మకు నూతన వస్త్రాలు సమర్పించి మొక్కుకున్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిడికి వినతి



ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, మరియు హాస్టల్స్‌లో డైలీవేజ్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్లకు 18 నెలలుగా ఉన్నటువంటి పెండింగ్ వేతనాలు చెల్లించాలని బుధవారం డైలీవేజ్ మరియు ఔట్ సోర్సింగ్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ఆధ్వర్యంలో ఐటిడిఏ డిడి పోచంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు రాజేందర్ మాట్లాడుతూ డైలీ వైజ్ వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు అందజేయాలని, ఔట్ సోర్సింగ్ వర్కర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600 వేతనం చె ల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కరోనా లాక్ డౌన్ కాలానికి వేతనం ఇవ్వాలని, ప్రతి వర్కర్‌కు రెండు జతలు యూనిఫామ్ దుస్తులు అందజేయాలని, పోస్టు మెట్రిక్ వర్కర్ల నుండి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కట్ చేసిన పిఎఫ్ డబ్బులు మొత్తం కార్మికుల అకౌంట్‌లో జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడే సులోచన, కమల, శాంతమ్మ, సంతోష, రమణమ్మ , సమ్మయ్య పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదటి ఇంటర్ పరీక్షలు

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు టిటిడబ్ల్యూఆర్‌జెసి బాలికల కళాశాలల యందు సెంటర్లు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల 354 మంది విద్యార్థులకు గాను 323 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాయగా, 31 మంది గైర్హాజర్ అయ్యారు. టిటిడబ్ల్యూఆర్‌జెసి బాలికల కళాశాల నందు 166 మంది విద్యార్థులకు గాను 155 మంది హాజరై పరీక్షలు రాయడం జరిగింది. 11 మంది గైర్హాజర్ అయ్యారు.

## సంతాపం తెలిపిన కలాం ఫౌండేషన్

**వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్**
**రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సతేంద్రం**

వెంకటాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు తౌటిరెడ్డి జగన్నాథ రెడ్డి (103) అనారోగ్యంతో హైదరాబాద్‌లో మంగళవారం మృతి చెందాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురైన ఆయన ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రజాకార్ల మూవ్‌మెంట్‌లో నిజాం పరిపాలన కు వ్యతిరేకంగా జగన్నాథరెడ్డి భార్య భర్తలు కాసాని నారాయణ ఆధ్వర్యంలో పోరాటం చేశారు. లక్ష్మీదేవిపేట గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన స్పందించి వారికి సహాయం చేసే జగన్నాథరెడ్డి దంపతులు అంటే గ్రామస్తులకు ఎంతో గౌరవం. గత సంవత్సరం ఆయన కుమారుడు తౌట్ రెడ్డి మధుసూదన్ రెడ్డి మృతి చెందాడు. కాగా జగన్నాథరెడ్డి హైదరాబాద్‌లోని తన చిన్న కుమారుడు ఇంటి వద్ద ఉండగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు హైదారాబాదులో బుధవారం నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

కలాం ఫౌండేషన్ సంతాపం...

లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన తౌట్ రెడ్డి జగన్నాథరెడ్డి మృతి తీరని లోటని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సతేంద్రం తెలిపారు. ఆయన మృతి పట్ల వారు స్పందించి మాట్లాడుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఐటిడిఏ డిఇగా రాములు



ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ డిఇగా రాములు బుధవారం నియమితు లైనారు. ఈయన భద్రాచలం ఐటిడిఏ డీఇగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఏటూర్‌నాగారం డిఇగా బాధ్యతలు స్వీకరించారు .

## నర్సరీలను పరిశీలించిన డిఆర్‌డిఓ శ్రీనివాస్

వెంకటాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్, ఎల్లారెడ్డి పల్లె, నల్లగుంట, లక్ష్మీదేవిపేట గ్రామాలలో బుధవారం డీఆర్డీవో శ్రీనివాస్ బుధవారం నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండటం వలన నర్సరీ షెడ్లు, నెట్ ల ఏర్పాటు చేయాలని తెలిపారు. నర్సరీలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఏపీడీ వెంకటనారాయణ, ప్లాంటేషన్ మేనేజర్ కిశోర్, ఏపీఓ సునీత, ఈసీ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ లు కుమార స్వామి, సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రామాచారి, రాధిక, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు




చందుర్తి, ప్రభాతవార్త.

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శిస్తే ఊరుకునేది లేదని బిజెపి మండల అధ్యక్షులు రాకేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్‌లు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బుధవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని, బండి సంజయ్ గురించి ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని అన్నారు. బండి సంజయ్‌ను అడ్డుకోవడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతకుంట గంగాధర్, అంబాల శ్రీకాంత్, అయోధ్య పర్శ రాములు, ముప్పిడి సత్తయ్య, బోరుగాయ తిరుపతి, చింతకుంట సాగర్, మెంగని శ్రీనివాస్, పెరుక రంజిత్, సిరికొండ తిరుపతి, మేడిశెట్టి శ్రీహరి, ప్రేమ్ చారి పాల్గొన్నారు.

## నేర, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ కోసం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడ

– పెద్దపల్లి ఏసిపి, సర్కిల్ ఆఫీసులు, పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



నేర, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ కోసం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడ నిర్వహించనున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి ఏసిపి కార్యాలయం, సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతోపాటు పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్, కమాండ్ కంట్రోల్ రూంను సందర్శించి, రికార్డులను, సిసి కెమరాల పని తీరును పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరుపై, జిల్లా కేంద్రంతోపాటు గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని, బ్లూకోట్స్ టీమ్‌లు 24గంటల పాటు పనిచేస్తాయని అన్నారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక శక్తుల నిర్మూలనకు పెద్దపల్లిలో ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెడతామని తెలిపారు. పట్టణ కేంద్రంతోపాటు శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు ఆపరేషన్ గరుడ పేరిట డ్రోన్‌లతో పెట్రోలింగ్ నిర్వహించి, ప్రత్యేక నిఘా ప్రారంభిస్తామని అన్నారు. పెద్దపల్లిలో విజయవంతమైతే కమిషనరేట్ వ్యాప్తంగా అమలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో గోదావరిఖనిఏసిపి రమేష్, సిఐ కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణ్ రావు, మల్లేష్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మేడిగడ్డ పర్యటనను స్వాగతిస్తున్నాం

- కాళేశ్వరం శివాలయంలో అవినీతికి పాల్పడినట్లు ఒప్పుకోవాలి
- తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- బిఆర్ఎస్ నాయకులకు తేల్చి చెప్పిన రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్.రాజ్‌ఠాకూర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనార్థం వస్తే స్వాగతిస్తామని రామగుండం శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. బిఆర్ఎస్ నాయకుల ఛలో మేడిగడ్డ పర్యటనను స్వాగతిస్తున్నామని, ఈ సందర్భంలో విలేకరుల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొని మాట్లాడుతూ కాళేశ్వరంలోని శివుడి విగ్రహం దగ్గర బిఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడ్డామని, తప్పు ఒప్పుకొని తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణలు చెబుతూ చెంపలు వేసుకోవాలని ఆయన బిఆర్ఎస్ నాయకులకు తేల్చి చెప్పారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లాంటి వారిని కూడా మేడిగడ్డకు తీసుకెళ్లాలని శాసన సభ్యులు కెటిఆర్‌కు సవాల్ విసిరారు. బిఆర్ఎస్ నాయకుల అవినీతి బండారం బయట పడుతుందనే ఛలో మేడిగడ్డ పర్యటనకు పూనుకున్నారని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులకు నిజాయితీ ఉంటే ప్రజల ముందు ఏ ముఖంతో నిలబడుతారో చూడాలని ఆయన ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో వేల కోట్ల రూపాయలు మింగి రాష్ట్రంలోని రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ ఏ రోజైనా ప్రజలకు క్షమాపణ చెప్పాల్సి వస్తుందని రాజ్‌ఠాకూర్ అన్నారు.

## నకిలీ గల్ఫ్ ఏజంట్ అరెస్ట్

– రిమాండ్‌కు తరలింపు

వేములవాడ, ప్రభాతవార్త.




బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన నకిలీ గల్ఫ్ ఏజంట్ చంద్రశేఖర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మల్యాల దుర్గయ్య అనే వ్యక్తి దగ్గర ఉక్రెయిన్ దేశానికి పంపిస్తానని రెండు సంవత్సరాల కిందట 2లక్షల 75వేల రూపాయలు తీసుకొని, గల్ఫ్ పంపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. బాధితుడు డబ్బులు అడిగినప్పుడల్లా ఏదో ఒక సాకు చెప్పి తప్పించుకోవడంతో పోలీసులను ఆశ్రయించాడన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు నిందితున్ని జగిత్యాల బస్టాండ్‌లో పట్టుకొని ఇమిగ్రేషన్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించామని అన్నారు. నకిలీ గల్ఫ్ ఏజంట్ల మోసాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు, ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఏజంట్లను సంప్రదించి, ఉపాధి అవకాశాలను పొందాలని అన్నారు. నకిలీ గల్ఫ్ ఏజంట్ల భారీన పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## మంత్రి పొన్నం, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిజెపి కౌన్సెలర్

వేములవాడ, ప్రభాతవార్త.



రాష్ట్ర బిసి, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో వేములవాడ పట్టణ 24వ వార్డు బిజెపి కౌన్సెలర్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పొన్నం, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కౌన్సెలర్ దంపతులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులయ్యి కాంగ్రెస్‌లో చేరామని కౌన్సెలర్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తనసాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. కౌన్సెలర్‌తోపాటు 100 మంది వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## ఆల్ ఇల్మ్ పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ ప్రదర్శన



గోదావరిఖని, ప్రభాతవార్త.

జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని స్థానిక అడ్డగుంటపల్లిలోని ఆల్ ఇల్మ్ పబ్లిక్ స్కూల్‌లో కరస్పాండెంట్ మౌలానా అబ్దుల్ రెహమాన్ షాకీర్ అధ్యక్షతన పాఠశాల విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలు ఇచ్చారు. ముఖ్య అతిథులుగా రామగుండం ట్రస్మా అధ్యక్షులు ఎ.సమ్మారావు, జిల్లా ట్రస్మా అధ్యక్షులు కె.రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు తిలకించి, అభినందించారు. కార్యక్రమంలో ట్రస్మా నాయకులు పి.అంజారెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్.తిరుపతి రెడ్డి, డి.నాగరాజు, జ్యోతి, ఎల్.రవి, సునీత, మమతా రెడ్డి, సత్తార్ సాహెబ్, ముస్తాఫా, అహ్మద్ మొయినుద్దీన్, ఫసియుద్దీన్, 44వ డివిజన్ కార్పొరేటర్ ముస్తాఫా తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన చైర్ పర్సన్ గాజుల లక్ష్మి

– ఎమ్మెల్యే విజన్న ఆధ్వర్యంలో పార్టీలో చేరిక



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా, ఎమ్మెల్యే విజ్జన్న వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రెండవ వార్డు నుంచి టిఆర్ఎస్ పార్టీ కౌన్సెలర్‌గా గెలుపొందిన గాజుల లక్ష్మి రాజమల్లు అప్పట్లో చైర్ పర్సన్ కొరకు తీవ్ర ప్రయత్నాలు చేసి, విఫలం అయ్యారు. అప్పటి నుంచి టిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. కౌన్సిలర్ల మద్దతు కూడగట్టుకొని అవిశ్వాసం ప్రవేశ పెట్టి నెగ్గి, చైర్ పర్సన్‌గా బుధవారం ఎన్నికయ్యారు. వారికి కండువా కప్పి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గాజుల లక్ష్మి రాజమల్లు గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని, తిరిగి మళ్లీ సొంత పార్టీలోకి రావడం సంతోషకరమని అన్నారు. గత పాలకులు సుల్తానాబాద్‌పై సవితి తల్లి ప్రేమ చూపెట్టి పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధికి నోచుకోకుండా చేశారని, రోడ్లన్ని ధ్వంసం అయ్యాయని, గతంలో స్వర్గీయ బిరుదు రాజమల్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే తప్ప బిఆర్ఎస్ పార్టీ వాళ్లు చేసిందేమీ లేదని అన్నారు. అతి త్వరలో పట్టణంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్‌తో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే విజ్జన్న అన్నారు. జడ్పిటిసి స్వరూప రాణి ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దామోదర్ రావు, అబ్బయ్య, కుమార్ కిషోర్, చిలుక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుళ్లను రాజకీయాల కోసం వాడుకోవద్దు.. ఒడితల ప్రణవ్

**- మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు.. బండికి సరికాదు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సృష్టిలో సర్వమతాలు భగవంతున్నే పూజిస్తాయి.. ఎవరి నమ్మకాలు వారివి.. ఎవరి విశ్వాసాలు వారివి.. అటు దేశంలో... ఇటు రాష్ట్రంలో బిజెపి పార్టీ ముక్కోటి దేవుళ్లను రాజకీయాలకు ముడిపెట్టి పార్టీ కోసం వాడుకోవడం దురదృష్టకరం.. దేవుళ్లను రాజకీయాలకు ముడిపెడితే.. ఆ భగవంతుడు బిజెపి నేతలను మెచ్చడు కాక మెచ్చడు.. ఆ పార్టీని నచ్చడు కాక నచ్చడు.. ఇప్పటికైన భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ రాజకీయాలకు దేవుళ్లను ముడిపెట్టడం.. రాష్ట్ర క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్ నిజమైన రామభక్తుడు, అపరభద్రాద్రి ఇల్లందకుంట సీతారామ చంద్రస్వామి దేవాలయానికి ఆయన చేసిన సేవలు రామునికి లక్ష్మణుడు లాగా.. అందించిన అక్కడి సంక్షేమ పథకాలు ఆ ప్రాంత ప్రజలకు తెలుసు.. ఆయనపై సైతం ఎంపి బండి సంజయ్ నోరు పారేసుకోవడం సరికాదని.. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు బుధవారం హుజురాబాద్ విలేకరుల సమావేశంలో తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని, గల్లీలో ఒకరికొకరు దూషించుకోవడం.. ఢిల్లీలో అలైబలైలు తీసుకోని, ఒప్పందాలు కుదుర్చుకోవడం తెలంగాణ ప్రజలకు తెలుసునని, పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరి సత్తా ఎంటో బయటపడుతుందని, బిజెపి నేతలు కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. ఊరుకోబోమని ప్రణవ్ స్పష్టం చేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దళితబంధు పథకం పూర్తి స్థాయిలో లబ్దిదారులకు ఎందుకు అందించలేదని ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. దళితబంధు పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీనిని రాజకీయం చేయవద్దని విలేకరుల సమావేశంలో ప్రణవ్ హితవు పలికారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మరో రెండు సంక్షేమ పథకాలను ప్రారంభించడం సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుందన్నారు. 500రూపాయలు గ్యాస్ బండ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హుజురాబాద్ ప్రజల పక్షాన ప్రణవ్ ధన్యావాదాలు తెలిపారు. ప్రజలకు మాట ఇస్తే.. మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, 70 రోజుల్లో నాలుగు పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. రానున్న మరికొద్ది రోజుల్లో మిగతా రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేసే బాధ్యత మాది అని ప్రణవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. త్వరలో నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీలను ప్రకటిస్తామని, నేరుగా లబ్దిదారులకు అందజేసే బాధ్యత కమిటీ చూసుకుంటుందని ప్రణవ్ అన్నారు. దళితబంధు పథకంపై అనవసరపు రాద్దంతం చేస్తున్నారని, ఎవరు ఆందోళన చెందవద్దని ప్రణవ్ అన్నారు.

**దళితబంధు లబ్దిదారులు ధైర్యంగా ఉండండి..** హుజురాబాద్ నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో డబ్బులు రాని దళితబంధు లబ్దిదారులు మీరు ధైర్యంగా ఉండండి.. మీ అకౌంట్లలో ఉన్న డబ్బులు ఎక్కడికి పోవు.. డబ్బులు వాపసు తీసుకోబడవు. ప్రభుత్వం మారిన రావల్సిన మొత్తం అందజేస్తామని లబ్దిదారులకు ప్రణవ్ హామీ ఇచ్చారు. కొందరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, అది సరైనది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి రాజకీయాలకు దూరంగా ఉంటే మంచిదని ప్రణవ్ హితవు పలికారు. గత రెండేండ్లుగా ఇరిగేషన్ శాఖ పట్ల బిఆర్ఎస్ నేతలు ఏమిచేసారని ప్రణవ్ ప్రశ్నించారు. నియోజకవర్గ పరిధిలో భూదందాలకు పాల్పడి ప్రభుత్వం భూమి అన్యాక్రాంతం చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని ప్రణవ్ సమావేశంలో హెచ్చరించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను బిఆర్ఎస్ నేతలు బేషరతుగా వాపసు తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని ప్రణవ్‌బాబు డిమాండ్ చేసారు.

**హుజురాబాద్‌లో అన్ని కమిటీలు రద్దు..** హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ, దాని అనుబంధ సంస్థల అన్ని కమిటీలను రద్దు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కొద్దిరోజుల్లో కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తామని, పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ప్రణవ్ నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, తిప్పారపు సంపత్, కసుబోజుల వెంకన్న, యండి సలీం, సొల్లు బాబు, ఎర్ర రమేష్, గూడెపు సారంగపాణి, కొలిపాక శంకర్, పూదరి రేణుక, చరణ్, రామారావు, కిరణ్, సాహెబుహుస్సేన్, విల్సన్, సదానందం, సుంక రమేష్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, వందలాది మంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన రామగుండం సిపి



**పాలకుర్తి, ప్రభాత వార్త:** బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ ను రామగుండం సిపి శ్రీనివాస్ బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. సిపిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బసంత్ నగర్ ఎస్ఐ ఆర్ స్వామి సిపికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సిబ్బంది గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**- సైన్స్ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం గంభీరావుపేట మండలంలోని పలు పాఠశాలలో ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని జగదాంబతండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవ వేడుకలలో మాజీ మంత్రి సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కెటిఆర్ పాల్గొన్నారు. సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని సీవీ రామన్ చిత్రపటానికి కెటిఆర్ పూలమాలలు వేసి విద్యార్థులు రూపొందించిన పలు సైన్స్ ఫెయిర్ కిట్లను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మండల పరిధిలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలతో పాటు పలు పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా కార్యక్రమాలలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, బొంది రమేష్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థికి దక్కిన చైర్మన్ పీఠం

**జగిత్యాల మున్సిపల్ చైర్మన్‌గా అడువాల జ్యోతి**

**చైర్మన్‌కు నామినేషన్ వేసిన ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థులు**

**బిఆర్ఎస్ పార్టీ తరపున సమిండ్ల వాణి,**

**టిఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా అడువాల జ్యోతి**

**సమిండ్ల వాణికి 23 ఓట్లు రాగా,అడువాల జ్యోతికి 24 ఓట్లుతో విజయం**

**అడువాల జ్యోతిని మున్సిపల్ చైర్మన్‌గా ప్రకటించిన**

**ఎన్నికల అధికారి గౌతంరెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్ చైర్మన్ పదవికై తీవ్ర పోటీ నెలకొనగా బిఆర్ఎస్‌పార్టీ నుండి ఇద్దరు చైర్మన్ పదవికి పోటీ చేయగా టిఆర్ఎస్ రెబల్ అభ్యర్థి అడువాల జ్యోతి జగిత్యాల మున్సిపల్ చైర్మన్ పీఠం వరించింది.జగిత్యాల మున్సిపల్ చైర్మన్‌గా మొదట టిఆర్ఎస్‌పార్టీకి చెందిన భోగ శ్రావణి పదవి చేపట్టగా మూడు సంవత్సరాల అనంతరం కొన్ని కారణాలతో శ్రావణి బిఆర్ఎస్ నుండి బిజెపి పార్టీకి వెళ్లడంతో చైర్మన్‌సీటు ఖాళీగా ఉండగా మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ చైర్మన్‌గా వ్యవహరించాడు.సంవత్సర కాలం అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చాక ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గత జీవోను మార్చి ప్రత్యేక జీవో తీసుకువచ్చాడు.దీంతో మళ్లీ జగిత్యాల మున్సిపల్ చైర్మన్ నియమించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు రావడంతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష ఫిబ్రవరి 28 తేదినా జగిత్యాల మున్సిపల్ చైర్మన్ నియామకం చేపట్టాలని ఆదేశించడంతో ఎన్నికల అధికారిగా జెడ్పి సిఈవో గౌతంరెడ్డిని నియమించారు.దీంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన శమిండ్ల వాణి,అడువాల జ్యోతి,వల్లేపు రేణుకల మద్య చైర్మన్ పదవి కాయి తీవ్ర పోటీ జరుగగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సమిండ్ల వాణికి మద్దతు తెలపడంతో,దీంతో సమిండ్ల వాణి,శ్రీనివాస్ కొందరు కౌన్సిలర్లతో క్యాంపుకు వెళ్లారు.బుధవారం రోజున నేరుగా మున్సిపల్ కార్యాలయంకు రావడంతో ఎన్నికల అధికారి గౌతంరెడ్డి నిబంధన ప్రకారం చైర్మన్ ఎన్నిక ప్రారంభించగా బిఆర్ఎస్‌పార్టీ నుండి సమిండ్ల వాణి,టిఆర్ఎస్ రెబల్‌గా అడువాల జ్యోతి నామినేషన్లు వేశారు.అంతకుముందే బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లుకు బి పార్టీ విప్ జారీ చేశారు.కాగా బిఆర్ఎస్ తరపున నామినేషన్ వేసిన సమిండ్ల వాణిని శివ కేసరిబాబు ప్రతిపాదించగా గోలి శ్రీనివాస్ బలపరిచినాడు.అలాగే బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థి అడువాల జ్యోతిని వలెపు రేణుక ప్రతిపాదించగా గుగ్గిళ్ల హరీష్ బలపరిచాడు.కాగా సమిండ్ల వాణికి బిఆర్ఎస్ కౌన్సిలర్లు 19 మంది ఎక్సాఫియో సభ్యునిగా ఎమ్మెల్యే ఒకటి బిజెపి ఒకటి ఇండిపెండెంట్ ఒకటి కాంగ్రెస్ 1 మొత్తం 23 ఓట్లు రాగా,బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థి అడువాల జ్యోతికి బిఆర్ఎస్ 9,కాంగ్రెస్ ఆరు,బిజెపి రెండు,ఇండిపెండెంట్లు ఐదు,ఎంఐఎం ఒకటి,ఫార్వార్డ్ బ్లాకు ఒకటి,మొత్తం 24 ఓట్లు వచ్చాయి.దీంతో ఎన్నికల అధికారి గౌతంరెడ్డి,అడువాల జ్యోతిని మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నుకున్నట్లు ప్రకటించి ధృవపత్రం అందజేశారు.




## నేడు ఆర్జీ-3కి సీఅండ్ఎండి రాక



**రామగిరి-ప్రభాతవార్త :** రామగుండం-3 పరిధిలోని అడ్రియాల ప్రాజెక్ట్,ఓసీపీ 2 ఏరియాలలో నేడు గురువారం రోజున సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ పర్యటిస్తారని ఆర్జీ3 జనరల్ మేనేజర్ ఎన్ సుధాకర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ గనిలో 3 సీమ్ పంప్ ఎంట్రీలను మరియు ఓసిపి-2 నందు కోల్ సైజర్స్ ను ప్రారంభిస్తారని ఒక ప్రకటనలో జీఎం తెలిపారు.

## 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్‌మేరాజ్ మహ్మద్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి, ప్రత్యేక అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ రామగుండంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ గురుకుల స్కూళ్లను పర్యటించి, పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సన్నద్ధతను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం రిజల్ట్స్ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని, ప్రధాన ఉపాధ్యాయులకు, సంబంధిత ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు, వార్డెన్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది, ఉర్దూ గ్రేడ్ టూ ఆఫీసర్, సూపరింటెండెంట్ ఫర్హానాజ్, సయ్యద్ అఖిల్ తదితరులున్నారు.



# అల్ఫోర్స్‌లో ఘనంగా సైన్స్ కార్నివల్ కార్యక్రమం





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ట్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ సైన్స్ కార్నివల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, సి.వి.రమాన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరత్న, నోబెల్ అవార్డ్ గ్రహీత సి.వి.రామన్ సేవలు ఎంతో చారిత్రాత్మకమైనవని, విశిష్టమైనవని అన్నారు. పాఠశాలలో వార్షిక విద్యాప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వారి ఆలోచనలను తెలుపుతున్నామని, కార్యరూపం దాల్చుతున్నామని చెప్పారు. అందులో భాగంగానే నేడు మన దేశంలో వారు కనుగొనట్టువంటి రామన్ ఫెక్ట్ గుర్తించిన సందర్భంగా జరుపుకునేటువంటి జాతీయ వైజ్ఞానిక దినోత్సవంలో భాగంగా నేడు అల్ఫోర్స్ సైన్స్ కార్నివల్ అనే పేరుతో వైజ్ఞానిక ప్రదర్శనను చేపట్టడం జరిగిందని చెప్పారు. ఇందులో సుమారు 250 మంది విద్యార్థులు వివిధ ఆకర్షనీయమైన ఆలోచింప చేసే నమూనాలను రూపొందించి వీక్షకులకు, సందర్శకులకు అత్యుత్తమంగా వర్ణించి చెప్పారు. వైర్లెస్ ఎలక్ట్రిక్ ట్రాన్స్ మిషన్, వెహికిల్ ఆక్సిడెంట్ కంట్రోల్ ప్రాజెక్ట్, ఫైర్ ఆలారమ్, రైస్ మిల్ ఫ్రీ క్లీనర్, వీ6 ఇంజన్, మంకీ గన్ తదితర నమూనాలు చాలా ఆకర్షింపచేసాయి. సందర్శనకు వచ్చిన తల్లిదండ్రులు విద్యార్థులు వర్ణించిన విధానాలకు ఆకర్షితులై అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని అత్యుత్తమ నమూనాలు రూపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

### తిరుపతినాయక్‌ను సన్మానించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కొత్తపల్లి మండల పరిషత్ వైస్ ఎంపీపీగా నియమితులైన చింతకుంట ఎంపీటీసీ సభ్యుడు తిరుపతి నాయక్‌ను బుధవారం కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవెని మధు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పారమిత పాఠశాలల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ శాస్త్రవేత్తల వేషధారణలో నిర్వహించిన ప్రదర్శన, జల వనరులను పొదుపుగా ఎలా వాడుకోవాలి, థామస్ అల్వా ఎడిసన్ జీవిత చరిత్ర పై చేసిన నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన దూరదర్శిని పరికరం, వివిధ రకాల డ్రోన్‌లు, చంద్రయాన్-3 మాడల్, హైడ్రాలిక్ బ్రేక్, విశ్వశక్తి పాలపుంతల గురించి చేసిన పరిశోధనలు పలువురిని ఆలోచింపచేశాయి. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్‌రావు, డైరెక్టర్లు అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన, వియుఎంప్రసాద్, వినోద్‌రావు, హనుమంతరావు, ప్రిన్సిపాల్స్ రితేష్ మెహతా, శ్రీకర్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జాన్సన్ గ్లోబల్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నగరంలోని జాన్సన్ పాఠశాలలో అన్వేష్ 2024 అనే పేరుతో జాతీయ సైన్స్ డేని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ మోడల్స్, వాటి పరికల్పనలు ప్రదర్శించారు. ఇందులో భాగంగా వివిధ రకాల కాలుష్యాలు వాటి నివారణ, మానవ శరీరంలోని గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీల పనితీరు. వాతావరణంలోని మార్పులు పరిణామాలు, వివిధ రకాల పనిముట్లు వాటి పనితీరును విద్యార్థులు కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు విద్యార్థుల తల్లిదండ్రులను వివరించారు. వీరి ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. సైన్స్‌డే సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లు, తరగతి వారిగా మొదటి, రెండవ బహుమతులను కూడా అందజేశారు. ఈ కాకార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథులనుఇ, సంబంధిత సైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయులని పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్‌లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం, హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డిలు శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

# బ్లూబెల్స్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఫలితాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులందరూ దాదాపు 100 నమూనాలు తయారు చేసి అవి ఏవిధంగా పనిచేస్తాయో అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్విన్‌ట్రీలో ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జ్ఞానంతో కూడిన విద్య వలనే విద్యార్థుల మేధాశక్తి ప్రజ్వరిల్లి భారత పౌరులను తీర్చిదిద్దుకోగలమని, అలాంటి అంశానికి నిలువెత్తు నిదర్శనం బుధవారం ఆర్విన్‌ట్రీ పాఠశాలలో ఎక్స్‌పీరియా 4 పేరుతో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమమని పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి అన్నారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు వివిధ రకాల అంశాలపై తయారు చేసిన సోలార్ శక్తి, కాలుష్యనివారణ, హెల్మెట్ ఉంటేనే బైక్ నడవడం వంటి ప్రాజెక్టులు విద్యుచ్ఛక్తితో తయారు చేసిన పలు నమూనాలు పలువురిని ఆకర్షించాయి. అంతేకాకుండా మన భారత దేశానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్తల గురించి విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అచీవర్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** అచీవర్స్ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఇందులో విద్యార్థులు తమ సామర్థ్యాన్ని వెలికి తీసి వివిధ రకాలైన సైన్స్ నమూనాలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించి వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వాటిలో టెలిస్కోప్, రోబోట్, కిరణజన్య సంయోగ క్రియ విధానం, గుండె పని చేసే విధానం, డ్రిప్ ఇరిగేషన్, సౌర విద్యుచ్ఛక్తి, జల విద్యుచ్ఛక్తి, పిరియాడిక్ టేబుల్ నమూనాలు, మన ఆరోగ్యాన్ని కాపాడే ఫుడ్ పిరిమిడ్ వంటి ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## జడ్పీటీసీ గీకురు రవీందర్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ హుస్నాబాద్ నియోజిక వర్గ వ్యాప్తంగా నిర్వహింప తలపెట్టిన ప్రజాహిత యాత్రకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని కాంగ్రేస్ పార్టీ నాయకులు యాత్రను అడ్డుకోవడం సిగ్గు చేటని, మంగళవారం రోజున స్థానిక జడ్పీటీసీ గీకురు రవీందర్ చిగురుమామిడి మండల కేంద్రంలో ఎంపి బండి సంజయ్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా అసభ్యకరమైన పదాలు మాట్లాడిన వీడియోలు సైతం సోషల్ మీడియాలో నీ స్థాయి మరిచి పోస్టు చేసిన నీకు ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని, నీగత చరిత్ర చిగురుమామిడి మండల ప్రజలకు తెలుసని, మరోసారి ఎంపి బండి సంజయ్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని భారతీయ జనతా పార్టీ నాయకులు హెచ్చరించారు. నువ్వు ఒక జడ్పీటీసీవని, నీస్థాయి మరిచి ఒక ఎంపిని అగౌరవంగా మాట్లాడిన నీ మాటలు మండల ప్రజలు విన్నారన్నారు. అనంతరం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో జడ్పీటీసీ గీకురు రవీందర్‌పై బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కంది శంకర్, బుద్ధార్థి మహెందర్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దాసరి సాగర్‌రెడ్డి, దుడ్డెల నరేష్ పాల్గొన్నారు.



## జ్ఞానదీప్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులను చేసి, బాల శాస్త్రవేత్తలుగా మారి ఔరా అనిపించి, అబ్బురపరిచారు. ప్రముఖ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి, ప్రాజెక్టులను చూసి అభినందించారు. ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ఈ రోజు చేసిన సైన్స్ పరికరాలు రేపటి శాస్త్రవేత్తగా మారుస్తాయని ఉద్బోధించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లోని సృజనాత్మకత బయట పడి వారిని ఉన్నతులుగా తయారు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల రిన్ని జార్జ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి విద్యానికేతన్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ వాణి విద్యానికేతన్ హైస్కూల్‌లో నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని బుధవారం విద్యార్థులతో సైన్స్ ఫేర్ నిర్వహించారు. చిన్నారులు పాల్గొని సైన్స్ ఆర్గాన్స్, బాడీ అనాటమి, వాటర్ సైకిల్, సేవ్ ఎర్త్, ఫేసెస్ ఆఫ్ వర్షిప్, రాకెట్స్ రకరకాల ప్రాజెక్టులు చేశారు. ఈ ప్రదర్శనలను చూసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చారు. చిన్నారులు అందరూ ప్రాజెక్ట్ గురించి తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలు ఇలాంటి విజ్ఞానిక కార్యక్రమాలు చేయడాన్ని చూసిన పోషకులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ మానస, అశోక్, పి.శారద, యు.శారద, పి.రజిత, సోఫియా, శిరీష, కవిత, శ్వేత, శైలజ, వేదశ్రీ, లక్ష్మి, సంధ్యారాణి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## డిసిగ్నేషన్ మార్పిడికి అవగాహన కుదిరింది



గోదావరిఖని, ప్రభాతవార్త.

బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ డిసిగ్నేషన్ మార్పిడికి అవగాహన కుదిరిందని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1ఏ గనిపై యూనియన్ గేట్ మీటింగ్ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కోల్‌మైన్స్ ఆధ్వర్యంలో ద్వారా సమావేశాల ద్వారా గౌరవ ప్రదమైన డిసిగ్నేషన్ మార్పిడి చేయాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని, తుది నిర్ణయంగా ఫిబ్రవరి 6వ తేదీన జైసాల్మేర్ రాజస్థాన్‌లో జరిగిన స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో బిఎంఎస్ తరుపున సుదీర్ఘంగా చర్చించి ఒక అవగాహనకు వచ్చిందని, బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ రద్దు చేస్తూ గౌరవ ప్రదమైన హోదా కల్పించేందుకు హామీ ఇచ్చారని తెలిపారు తదుపరి సమావేశంలో కార్మికులకు సామాజికంగా హోదా కల్పిస్తూ ఆర్థిక ప్రయోజనాలు అందించేందుకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. సమావేశం ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్ అధ్యక్షతన జరగగా, సమావేశంలలో నాయకులు గంగిశెట్టి నరసింహులు, సతీష్, భీమునిపల్లి నారాయణ, చీకట్ల మల్లేశం, మునిగంట్ల మల్లేష్, తిరుపతి తదితరులున్నారు.

## ధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరణ



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో జిడికె 2వ ఇంక్లయిన్, ఏరియా వర్క్‌షాప్‌లలో కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మార్చి 1న ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు సాయంత్రం 4గంటలకు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్న యూనియన్ ఆర్జీ 1 కార్యదర్శి మెండే శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్మిక కుటుంబాలకు తాగునీరు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యాల పాలవుతున్న కనీస అవసరాలు తీర్చడంలో యాజమాన్యం నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ, తక్షణమే మంచినీటి కేంద్రం ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపడుతున్నట్లు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పి.శ్రీనివాస రావు, వంగల రాములు, శంకర్, సమ్మయ్య, భీమానాయక్, కుమార్, సంపత్, జనార్దన్, బొంకూరు సురేష్, బట్టు చంద్రయ్య, ఎడబ్ల్యూఎస్‌లో నంది నారాయణ, బత్తుల ఓదెలు, సంతోష్, బాదె రవి, బండారి సత్తి, సంద్ర రాజమౌళి తదితరులున్నారు.

## సింగరేణి స్కూల్ వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం



గోదావరిఖని, ప్రభాతవార్త.

వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి సింగరేణి స్కూల్ వార్షిక క్రీడా పోటీలు 2023-24 జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 ఎస్‌ఓటుజిఎం ఎం.రామోహన్ హాజరై పచ్చ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. సింగరేణి స్థాయి వార్షిక క్రీడా పోటీల్లో 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు 10వ తరగతి చదివే వారికి 1500 మీటర్ల పరుగు పందెం, 800, 400, 200, 100 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, లాంగ్ జంప్, జావలిన్ త్రో, డిస్క్, ఆర్చరీ, త్రోబాల్, హైజంప్, లాంగ్ జంప్ తదితర పోటీలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, సిఎంఓఎఐ సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షులు మల్లేష్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, అధికారులు అభిలాష్, రాజం, స్పోర్ట్స్ సూపర్ వైజర్స్ రమేష్, జాన్ వెస్లీ, నరేందర్ రెడ్డి, రాజు, శ్రీనివాస్ తదితరులున్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా గాజుల లక్ష్మి



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా రెండవ వార్డు కౌన్సెలర్ గాజుల లక్ష్మి రాజమల్లును 12 మంది కౌన్సెలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి ఎన్నుకున్నారు. ఫిబ్రవరి 3న ముత్యం సునీతపై పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో పెద్దపల్లి ఆర్డీఓ మధుమోహన్ అధ్యక్షతన బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేయగా, 12 మంది కౌన్సెలర్లు గాజుల లక్ష్మికి ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంతో గాజుల లక్ష్మి రాజమల్లు చైర్ పర్సన్గా ఎన్నికైనట్లు ఆర్డీఓ తెలిపారు. సందర్భంగా చైర్ పర్సన్ గాజు ల లక్ష్మి మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా నని, పట్టణాన్ని సుందరీకరంగా తీర్చిదిద్దేందుకు పాటు పడతానని అన్నారు.

# హుజూరాబాద్ వార్త

## వైభవంగా కుంకుమ పూజ..



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం ఎలబాక గ్రామంలోని ప్రనవాశ్రమం ఆవరణలో దాతల విరాళాలతో నిర్మించిన గోపాల కృష్ణ దేవాలయంలో గోపాలకృష్ణ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైనా బుధవారం కుంకుమ పూజ వైభవంగా జరిగింది. దీనికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హాజరు కాగా వేద పండితుడు మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట నాయకులు సాహెబ్ హుస్సేన్, రఘుపాల్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, గొట్టే రాజయ్య, నాగిడి రామ్ రెడ్డి, సంది సురేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, కొండాల్ రెడ్డితో వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై రేప్ కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష : సిఐ సంజీవ్

కమలాపూర్, ప్రభాత వార్త:




మైనర్ బాలికపై రేప్ కేసు విషయంలో నిందితుడికి హన్మకొండ ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ 20 సంవత్సరాల జైలు శిక్ష, 10వేల రూపాయల జరిమానా విధించారు. కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి బుధవారం కేసు నిర్ధారణ సెక్షన్ 235 సిఆర్‌పిసి కింద హన్మకొండ ఐపిడిజె కోర్ట్ నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 10వేల రూపాయల జరిమానా విధించింది. అదే విధంగా బాధితురాలికి పరిహారంగా రెండు లక్షల రూపాయలను ఇప్పించడం జరిగిందని సిఐ సంజీవ్ తెలిపారు.

## సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మరో రెండు గ్యారంటీలు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు, 500 రూపాయలకే గ్యాస్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసినందుకు గాను ఉప్పల్ గ్రామంలో సోనియా గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి ఓదెలు, కొండ రమేష్, హనుమాన్ల వీరేందర్, మిల్కూరి రాజు, జక్కుల రాములు, కనుకుల పరమేష్, పసుపునూటి మొగిళి, మిల్కూరి శ్రీనివాస్, నాయినేని వేణు రావు, ఎలిగేటి రాజమౌళి, వడిగె శ్రీనివాస్, ధర్మారావు,పాల్గొన్నారు.

# ఓదెల మండల వైస్ ఎంపిపిగా జీల తిరుపతి ఏకగ్రీవ ఎన్నిక

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండలంలోని వైస్ ఎంపిపిగా పల్లె కుమార్ గౌడ్ ను ఎన్నుకోగా వారు 2021 లో అనారోగ్యంతో మరణించడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు వైస్ ఎంపిపి పదవి ఖాళీ ఉన్నందున బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి వై. తిరుపతి రావు సమక్షంలో వైస్ ఎంపిపి పదవికి ఎన్నికలు నిర్వహించగా బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలు ఎంపిపి కునారపు రేణుకాదేవి, రెడ్డి స్వరూప, ఆరెల్లి సరోజన, జీల తిరుపతి, ఐరెడ్డి సరోజన, నోముల పద్మావతి, బిజెపి పార్టీ ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్ పాల్గొనగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన జీల తిరుపతి అభ్యర్థిత్వాన్ని కునారపు రేణుకాదేవి బలపరచగా ఒక బిజెపి పార్టీ ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్ తప్ప జీల తిరుపతిని బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలు చేతులెత్తి వారి మద్దతును తెలపడంతో ఎలాంటి పోటీ లేకుండా జీల తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికలు నిర్వహించిన తిరుపతి రావు ప్రకటించి వారికి ఎన్నికైనా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి జీల తిరుపతి మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన ఎంపిపి రేణుకాదేవికి ఎంపిటిసిలకు అలాగే మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నా పైన నమ్మకంతో వైస్ ఎంపిపి కట్టపెట్టినందుకు



ఎంపిపి, ఎంపిటిసిలకు సహకరించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని వారన్నారు. అనంతరం తిరుపతిని, ఎంపిపి, ఎంపిటిసిలు శాలువాలతో సన్మానించారు. అలాగే ఎంపిడివో కార్యాలయ సిబ్బంది సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. తిరుపతి, ఎంపివో వాజీద్, సూపరిండెంట్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

## మద్దుట్ల అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్



మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలంలోని ఓబులాపూర్ అటవీ సెక్షన్ పరిధిలో గల మద్దుట్ల అటవీ ప్రాంతాన్ని బుధవారం బాసర సర్కిల్ ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ సర్వానంద్ సందర్శించారు. ఈ సందర్భంగా అటవీ సెక్షన్ పరిధిలో అటవీ సంరక్షణ వన్యజీవుల సంరక్షణ నీటి గుంతలు, నాలా ప్లాంటేషన్ ప్రాముఖ్యత గల ప్రాంతాల తో పాటు అడవిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ వెంకటేశ్వర్ రావు, ఫారెస్ట్ రేంజ్ అధికారి లత తో పాటు బీట్ అధికారులు పాల్గొన్నారు.

## మల్యాల సిఐ బదిలీ.. కొత్త సిఐ గా నీలం రవి



మల్యాల, ప్రభాత వార్త:
రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మల్టీజోన్ 1 వ్యాప్తంగా బుధవారం సాయంత్రం జరిగిన సర్కిల్ ఇన్స్పెక్టర్ల బదిలీలలో భాగంగా మల్యాల సిఐగా ఉన్న పి. దామోదర్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆయనను మల్టీజోన్ వన్ కి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు వచ్చాయి. గత నెల 22న దామోదర్ రెడ్డి మల్యాల సిఐగా బాధ్యలు చేపట్టగా అనూహ్యంగా ఎన్నికల కమీషన్ తాజా ఆదేశాలు జారీ చేయడంతో బదిలీలు తప్పలేదు. కాగా ఏసిబిలో విధులు నిర్వహిస్తున్న నీలం రవిని మల్యాల సిఐగా బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. 2018లో మల్యాల ఎస్ఐగా కొనసాగిన నీలం రవి అనంతరం బదిలీ కాగా సిఐ గా పదోన్నతి పొంది ఏసిబి కి బదిలీ అయ్యారు. కాగా నీలం రవి మల్యాల సిఐ గా శుక్రవారం రోజు బాధ్యతలు చేపట్టానున్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజ్జన్నల చిత్రపటాలకు పాలాభిషేకం



ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ రమణ రావు ల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల మేరకు రెండు హామీలను ఇది వరకే నేరవేర్చగా ఫిబ్రవరి 27న ఇచ్చిన హామీ మేరకు మరోక రెండు హామీలైన గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంటుతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ హామీలను ప్రారంభించినందుకు సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజ్జన్న చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి శ్రీనివాస్, తుమ్మ సదానందం, గోపగాని గణేష్, కంకణాల సాయిరెడ్డి, అంబాల రాజు, పరుపాటి శివాజీ రెడ్డి, బండారి వర్షిత్, వినయ్, ఉమాపతి పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు

– జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పద్మ



చందుర్తి, ప్రభాతవార్త.
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ముస్కు పద్మ మల్లారెడ్డిలు అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన పొన్నం ప్రభాకర్‌పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి ఒక్క పైసా తేని బండి సంజయ్‌ను ప్రజలు నిలదీయాలని అన్నారు.

# మేం ఏం పాపం చేశాం..

చందుర్తి, ప్రభాతవార్త.
ఐదు సంవత్సరాల కాలంలో చందుర్తి మండలానికి ఎంపీ నిధులు ఒక్క పైసా కూడా మంజూరు కాలేదు. ఎంపీ పదవీ ముగుస్తున్న తరుణంలో పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని గత వారం రోజుల క్రితం చందుర్తి మండల కేంద్రానికి ఎంపీ నిధులను 80లక్షలు మంజూరు చేశారు. మిగతా 18 గ్రామాలకు ఒక్క పైసా కూడా మంజూరు కాకపోవడంతో బిజెపి కార్యకర్తలు నిరుత్సాహంలోఉన్నారు. ఎంపీ బండి సంజయ్ ఐదు సంవత్సరాల కాలంలో ఏ ఒక్క గ్రామానికి నిధులు కేటాయించిన దాఖలాలు లేవు. చందుర్తి మండల కేంద్ర సర్పంచ్ భర్త జిల్లా అధ్యక్షుని పైరవీతో పెద్ద ఎత్తున నిధులను సాధించాడు. చందుర్తి ఒక్క గ్రామానికి నిధులు రావడం



మిగతా గ్రామాలకు నిధులు రాకపోవడం కార్యకర్తలు నిరాశకు గురయ్యారు. జిల్లా అధ్యక్షుడు అన్ని గ్రామాల్లో పార్టీపై నమ్మకం ఉండేదని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఎంపీ నిధులను గ్రామాలకు కేటాయిస్తే ఎన్నికల్లో ప్రయోజనం చేకూరుతుం దని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

# పెద్దపల్లి వార్త

## బిజెపి ఆధ్వర్యంలో బండి సంజయ్ కి పాలాభిషేకం



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:
బిజెపి వేములవాడ రూరల్ మండలం ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కి పాలాభిషేకం చేయడం జరిగింది. నిన్న హౌరంగ జేబులు, పాజహానుల వారసులు మా సంజయ్ అన్న దిష్టిబొమ్మను తగలబెట్టడం జరిగింది. దీనికి నిరసనగా బుధవారం బిజెపి రాష్ట్ర పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామన్న ఆదేశంతో సంజయ్ కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవి కిషోర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేష్, బిజెవైఎం అధ్యక్షులు జంగం వంశీ, ఓబిసి నాయకులు వనపర్తి పరశురాములు, బూత్ అధ్యక్షులు ఉప్పుల గౌతం, లింగంపల్లి కిషోర్, శక్తి కేంద్రం ఇంచార్జీ సమోజీ గౌతం, బిజెపి నాయకులు చందనం కిషోర్, తిరుపతి, అరవింద్ ఎపాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా గాజుల లక్ష్మి



చందుర్తి, ప్రభాతవార్త.
సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా రెండవ వార్డు కౌన్సెలర్ గాజుల లక్ష్మి రాజమల్లును 12 మంది కౌన్సెలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి ఎన్నుకున్నారు. ఫిబ్రవరి 3న ముత్యం సునీతపై పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో పెద్దపల్లి ఆర్డీఓ మధుమోహన్ అధ్యక్షతన బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేయగా, 12 మంది కౌన్సెలర్లు గాజుల లక్ష్మికి ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంతో గాజుల లక్ష్మి రాజమల్లు చైర్ పర్సన్గా ఎన్నికైనట్లు ఆర్డీఓ తెలిపారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్‌ను కౌన్సెలర్లు పలువురు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గాజుల లక్ష్మి మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, పట్టణాన్ని సుందరీకరంగా తీర్చిదిద్దేందుకు పాటు పడతానని అన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.
గోదావరిఖని కల్యాణ్ నగర్‌లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ గాలి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం మున్సిపల్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, విశిష్ట అతిథులుగా మండల విద్యాధికారి పి.సంపత్ కుమార్, వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్, నాయకులు పెద్దెల్లి ప్రకాష్ హాజరయ్యారు.

# కాంగ్రెస్ నేతలు బండి సంజయ్‌కి క్షమాపణ చెప్పాలి

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం**

**బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్**

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో వరంగల్-కరీంనగర్ ప్రధాన రహదారిపై మండల బీజేపీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ చేపట్టిన రెండో విడత ప్రజాహిత యాత్రలో కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్‌కుమార్ మాట్లాడిన మాటలు వక్రీకరించి దాడులకు పాల్పడడం సరైంది కాదన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేసిన పొన్నం ప్రభాకర్‌కు వ్యతిరేకంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడితే వారి మాటలను వక్రీకరించి మాట్లాడారని, బండి సంజయ్‌కుమార్‌కి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు, పొన్నం పెంపుడు కుక్కలు దాడులు చేస్తున్నారని ఆరోపించారు. దాడులకు ప్రతిదాడులు చేస్తామని హెచ్చరించారు. మానకొండూర్ కాంగ్రెస్ స్థానిక నేతలు వాపును చూసి బలుపు అని మురుస్తున్నారని, బండి సంజయ్‌కుమార్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కత్తి ప్రభాకర్‌గౌడ్, కంది రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు వుషకోయిల రమేష్, యాట లక్ష్మారెడ్డి, వెల్మరెడ్డి రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి చొప్పరి అశోక్, ఈస్ట్‌జోన్ కిసాన్‌మోర్చా అధ్యక్షుడు మాచర్ల కోటేశ్వర్, జిల్లా నాయకులు



మునిగంటి కుమార్, గాదె రంజిత్‌రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, ప్రధాన కార్యదర్శులు ఎదులపురం అశ్విన్‌తేజ, పోచంపల్లి శ్రీనివాస్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కత్తి రాకేష్‌గౌడ్, నాయకులు సింగిరెడ్డి రమణారెడ్డి, ఆరెపల్లి సునంద్, కొమ్మ అనిల్‌యాదవ్, శ్రీకాంత్, అజయ్ పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## మాట తప్పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

- గ్యారంటీల అమలే లక్ష్యం

- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటతప్పని ప్రజా నాయకుడని ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ అన్నారు. ఈ మేరకు వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సంబరాలలో వారు పాల్గోని మాట్లాడారు. మాట ప్రకారం 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుకు శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలోని ఎన్నో కుటుంబాలకు ఈ పథకాలు అండగా నిలుస్తాయని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో 16 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. దేశంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మండల మహిళా అద్యక్షురాలు స్వప్న, మాజీ సర్పంచ్ మునిగాల సుదీష్ణ సుధాకర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు పెద్ది రాజేందర్, జిల్లా బిసి సెల్ ఉపాధ్యాక్షులు గుర్రం రమేష్ గౌడ్, ఎస్‌సి సెల్ ఉపాధ్యాక్షులు కడారి శంకర్, నాయకులు సంబోజి సునిల్, మావురం రాములు, నిజానపురం చందు, బొడిగె తిరుపతి గౌడ్, కునమల్ల రాజశేఖర్, కైలాసం, కళ్యాణపు శ్రీనివాస్, కట్టెకొల లక్ష్మణ్, బూస బీమయ్య, నిట్టు వేణు, రాజన్నల తిరుపతి, సత్తు శ్రీనివాస్, నెల్లి సంతోష్, అఖిల్, తొడెటి విద్యాసాగర్, అఖిల్, శంబయ్య, తదితరులు పాల్గోన్నారు.

## గురుకులంలో సైన్స్ డే వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి తరగతిలోని విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనను వివరించారు. ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి మాట్లాడుతూ విద్యార్థులు స్వంతగా పలు ప్రదర్శనలను తయారు చేయడం వలన వారిలో విజ్ఞానభివృద్ధి చెందడంతో పాటు జిజ్ఞాస పేరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను స్వయంగా అడిగి తెల్సుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గోన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మానకొండూర్ ఎంపీడీవో నరసయ్య



మానకొండూర్, ప్రభాతవార్త :

మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని గ్రామీ ప్రాంతంలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ ఎంపీడీవో నరసయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని శ్రీనివాస్‌నగర్, జగ్గయ్యపల్లి, లింగాపూర్, వెల్ది గ్రామాలలో నిర్వహించిన ఉపాధిహామీ పనులను, పల్లె ప్రకృతివనం, నర్సరీ కేంద్రాలను ఎంపీడీవో నరసయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనివద్ద కూలీలకు మంచినీరు, షెడ్, ఎయిడ్‌బాక్స్, తప్పకుండా ఏర్పాటుచేయాలన్నారు. ఇచ్చిన కొలకల ప్రకారం కూలీలు పనిపూర్తిచేసి వేతనం పొందాలన్నారు. వేసవికాలంలో ఉదయాన్నే పని వద్దకు చేరుకొని పనిపూర్తిచేసుకుని వెళ్లాలని కూలీలకు తెలిపారు. వెల్దిలో నర్సరీ కేంద్రంలో మొక్కలు, పల్లె ప్రకృతివనంలోని రకాల పూల, పండ్ల మొక్కలను చూసి చాలా బాగున్నాయని ఎంపీడీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు సంపత్, మధుమిత, సుష్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు ధర్మేందర్, మహేందర్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌చ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవీంద్రచారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీ పథకంలో భాగంగా నాలుగు పథకాలను అమలు చేశామని, ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా మరో రెండు పథకాలను కూడా అమలు చేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, రామాంజనేయ, కొండ్ర సురేష్, రామిడి తిరుమల్‌రెడ్డి. ఎడ్ల శ్రీధర్, గుడాల మహేందర్, కనకం కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టాలి

-కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కరపత్రాల ఆవిష్కరణ

-మాజీ మంత్రి కేటీఆర్



సిరిసిల్ల బ్యూరో,ప్రభాతవార్త:

కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ పన్నుతున్న కుట్రలను తప్పికొట్టాలని మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టమధుకర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ వాస్తవస్తావాల పై రూపొందించిన కరపత్రాన్ని సిరిసిల్లలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో ఓటు కోసం కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూల్చే కుట్ర పన్నుతోందని ఆరోపించారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను తొలగించి,మరమ్మతులు చేసి ప్రాజెక్ట్‌ను పునరుద్ధరణ చేపట్టాల్సిన ప్రభుత్వం అసత్య ఆరోపణలతో బీఆర్ఎస్‌ను బదనామ్ చేసి కుట్ర పన్నుతోందన్నారు. ప్రపంచంలోనే నంబర్ వన్ ప్రాజెక్ట్‌గా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఏర్పడిన చిన్న చిన్న సాంకేతిక లోపాలను భూతద్దాంలో చూపిస్తూ,ప్రాజెక్ట్ ప్రతిష్టను మంటగలుపుతోందని విమర్శించారు. ఓట్ల కోసం రైతుల నోట్లో మట్టిగొట్టి పనులను మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ,సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య,బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్,టౌన్ ప్రెసిడెంట్ కాపురవేని భాస్కర్,కాట అనిల్ తదితరులు ఉన్నారు.

## ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శన

రామడుగు ప్రభాతవార్త:



జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా మండలంలోని వెదిర ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు తమ ప్రదర్శనలతో ఉత్సాహంగా పాల్గోన్నారు. ప్రతి విద్యార్థి తమ పని నమూనాలను ఎంతో వినుత్నంగా తయారు చేయడమే కాక, వాటి పని విధానాన్ని అద్భుతంగా వివరించారు. ఈ నమూనాలలో అంటీస్లీపింగ్ అలారం వైల్ డ్రైవింగ్ సౌరశక్తియే స్థిరమైన శక్తిగా అను తెలుపు నమూనా, న్యూటన్ మూడవ గమన నియమ సూత్ర నమూనా పలు జీవశాస్త్ర నమూనాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అంతేకాక కొందరు విద్యార్థులు నేషనల్ సైన్స్‌డే ప్రత్యేకతను సీవి రామన్ వైజ్ఞానిక ఆవిష్కరణల గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సి.వి. రామన్ చెప్పిన నామతం సైన్స్ దానిని జీవితాంతం ఆరాధిస్తా అను పదాలను గుర్తుచేశారు. అంతేకాక ప్రతి విద్యార్థి సివి రామన్ ను ఆదర్శంగా తీసుకున భవిష్యత్తులో ఎన్నో గొప్ప ఆవిష్కరణలకు కారకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకాలు

**పాలకుర్తి, ప్రభాత వార్త:** మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్మిక సంఘం నాయకులు బుధవారం వేరువేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పొట్యూర్ లో జరిగిన కార్యక్రమంలో ఆరు గ్యారంటీల్లో భాగంగా 500 రూపాయలకు సిలిండర్ 200 యూనిట్ల హామీని అమలు పరచడంతో కాంగ్రెస్ నాయకులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ముఖ్య అతిధిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గంగాధర్, రమేష్, వేల్పుల రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు అనుబంధ సంఘాల నాయకులు హాజరయ్యారు. అలాగే కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద జరిగిన మరో కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య నేతృత్వంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇప్పుడున్న ఈఎస్ఐ ఆసుపత్రికి అనుబంధంగా మరో 66 పడకలతో ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టేందుకు కసరత్తు చేస్తున్న శ్రీధర్ బాబుకు అలాగే జీవో 22 అమలుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కృషిని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కావడంతో అందరికి అనుకూలంగా ఉంటుందని, అలాగే జీవో 22 తో అసంఘటిత



కార్మికులందరికి మేలు జరుగుతుందని ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ప్రసంగించిన యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా రామగుండం నియోజకవర్గం గుర్తింపు ఉందని ఈఎస్ఐ ఆసుపత్రితో అందరికి మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నాయకత్వంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అనే దాంట్లో ఎలాంటి సంశయం లేదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కాలువ అంజయ్య యాదవ్, పలువురు కాంట్రాక్ట్ కార్మికులు, పాలకుర్తి మాజీ సర్పంచ్ దుర్గం జగన్, కాంగ్రెస్ నాయకులు శీలగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో అసమ్మతి సెగలు..?

**- మండల శాఖ మార్పు పై పట్టు - జిల్లా అధ్యక్షుడిని కలిసిన అసంతృప్తి నాయకులు**
**- మండలంలో చీలిన రెండు వర్గాలు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** భారతీయ జనతపార్టీలో అసమ్మతి సెగలు బయట పడ్డాయి. రెండు వర్గాలుగా వీడిపోయి, ఏకంగా మండలశాఖను మార్పు చేయాలనే డిమాండ్ చేసే స్థాయికి చేరుకున్నాయి. కొంత కాలంగా అసంపుర్తిగా ఉన్న నాయకులు,కార్యకర్తలు అదిష్టానాన్ని కలిసి తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. కోనరావుపేట మండల బీజేపీ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు, కార్యకర్తలు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణను కలిసి, తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్లు తెలిసింది. కొద్ది రోజులుగా మండలశాఖ తీరు సంతృప్తిగా లేదనీ, పార్టీలో ఉన్న కొంత మంది నాయకులు చెప్పిన విధంగానే నడుచుకోవడంతో పాటు, కార్యక్రమాలు, ప్రెస్‌మీట్ లాంటి వాటికి మిగితా నాయకులు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వకపోవడం పై అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా పార్టీలో ఉన్న క్యాడర్‌కు సముచిత న్యాయం కల్పించకపోవడం పై తీవ్ర అసంతృప్తిగా ఉన్నామని అధ్యక్షుడి దృష్టికి తీసుకవెళ్లినట్లు సమాచారం. మండలంలో ఏళ్లుగా బీజేపీ పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేసిన కార్యకర్తలను, నాయకులను విస్మరించడమే కాకుండా, కనీసం పార్టీ విషయాలను తమ దృష్టికి తీసుకరావడం లేదని ఆవేధన వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా ప్రతి ఒక్కరిని సమన్వయంతో ముందుకు తీసుకవెళ్లకుండా కొందరు చెప్పిన విధంగానే మండలశాఖ నడుచుకోవడం తమకు ఇబ్బందిగా ఉందనీ, పలుమార్లు పార్టీ మీటింగ్‌లో ఈ అంశాల పై చర్చించినప్పటికి ఫలితం లేకుండా పోయిందని వాపోయినట్లు సమాచారం. అంతేకాకుండా పక్షం రోజుల క్రితం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు కార్యకర్తల ఎదుటే కొట్లాడుకోవడం, అప్పటి నుంచే విబేధాలు బయట పడడం ప్రారంభమైనట్లు పార్టీలో చర్చించుకుంటున్నారు. అప్పటి నుంచి మండలశాఖ మార్పు కోసం అసంతృప్తి నాయకులు,కార్యకర్తలంతా ఏకమైనట్లు తెలిసింది. దీంతో బుధవారం దాదాపు 50 మంది వరకు ఆయా గ్రామాల నుంచి నాయకులు,కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడి రామకృష్ణను కలిసి, నాయకత్వాన్ని మార్పు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిసింది. దీంతో సానుకులంగా స్పందించి, ఈ విషయాన్ని ఆదిష్టానం దృష్టికి తీసుకవెళ్లుతానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఏది ఏమైనా బీజేపీ మండలంలో అసమ్మతి సెగలు పొడిచూపడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేయిత్రి సోనియా గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6గ్యారెంటీ పథకాలలో భాగంగా రెండు గ్యారెంటీలు మహిళలకు 500 రూపాయలు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మండలానికి ఎస్‌డిఎఫ్, ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 2 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి, మండల కాంగ్రెస్ యువ అధ్యక్షుడు రంజని నరేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తలారి నర్సింలు, మండల ఉపాధ్యక్షులు కొంరయ్య,



నాయకులు ఆగుల్ల రాజేశం, వెల్మల రాంరెడ్డి, వేముల సత్యం గౌడ్, కరెడ్ల కొండల్ రెడ్డి, మాదాసు అనిల్, వుచిడి బాల్ రెడ్డి, మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు ధనుకుల కొండయ్య, చికోడు గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నెభాను, పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షులు అనిమేని రాజు, కరుణాకర్, బండి లక్ష్మిపతి, మామిళ్ల ఆంజనేయులు, కదిరి సత్యం గౌడ్ తదితరులున్నారు.

# కోళ్లపై వీధి కుక్కల దాడి

**- 16 కోళ్లు మృతి**

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని మినుప దేవేందర్ కీళ్ల నొప్పులతో వ్యవసాయం మానేసి, కోళ్లను పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజూలాగే బాత్ రూమ్ గదిలో కోళ్లను ఉంచి డోర్ పెట్టాడు. మంగళవారం అర్ధరాత్రి వీధి కుక్కలు డోర్ తీసి కోళ్లపై దాడి చేసి చంపాయని తెలిపాడు. వీధి కుక్కల కోళ్లపై దాడి చేసి 16 కోళ్లను చంపేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఉపాధి పోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని భార్యభర్తలు కంట తడి పెట్టారు. మొన్న ఐలయ్యకు చెందిన గొర్లపై దాడి చేస్తే 20 గొర్లు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే వీధికుక్కలు తరుచూ దాడి చేస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. చికెన్, మటన్ సెంటర్‌ల ముందు పడేసిన మాంసం తింటూ వీధి కుక్కలు ఇలా క్రూరంగా తయారయ్యి దాడి చేస్తున్నాయని స్థానికులు భయపడుతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.






# ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ జడ్పిహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలను నిర్వహించారు. 25 వర్కింగ్ మోడల్స్, ప్రాజెక్ట్స్, డ్రాయింగ్ సంబంధించి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరికి భారతి ఫౌండేషన్ సౌజన్యంతో బహుమతులు అందజేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముస్తాబాద్ పోలీసు శాఖ వారి నుంచి ప్రత్యేకంగా ప్యాడ్స్, వాటర్ బాటిల్స్ అందజేశారు. హెచ్ఎం రాధాకిషన్ రావు మాట్లాడుతూ గోరు ముద్ద కార్యక్రమంలో కావటి మహిపాల్, మామిండ్ల రాజు 15వేల రూపాయలు విద్యార్థులకు స్నాక్స్ కోసం ఇచ్చారు. వారికి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేష్మ, సుల్తానా, రాజిరెడ్డి, అలీముద్దీన్, పరుశ రాములు, మధు, హుస్నొద్దీన్, భూపతి తదితరులున్నారు.

# సైన్స్‌తోనే శాస్త్రీ దృకృథం

**చందుర్తి, ప్రభాతవార్త:** సైన్స్‌తో విద్యార్థుల్లో శాస్త్రీయ దృకృథం పెరుగుతుందని చందుర్తి ఎంపిటిసి పులి రేణుక సత్యం అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో



తయారు చేసినటువంటి పాఠ్యాంశ కృత్యాలు, ప్రయోగాల ప్రదర్శనను స్థానిక ఎంపిటిసి పులి రేణుక సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే బాల మేదస్సులను ఉత్తేజ పరిచి, వారిలో శాస్త్రీయ దృకృథాన్ని పెంపొందించి, తద్వారా ప్రతి పాఠశాలను నూతన ఆవిష్కరణల వేదికగా రూపొందించాల్సిన ఆవశ్యకత నేటి సాంకేతిక యుగంలో ఎంతైనా ఉందని అన్నారు. విద్యార్థులలో చిన్న తనం నుంచి శాస్త్రీయ దృకృథాన్ని పెంపొందించి భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని అన్నారు. పిల్లలు సొంత వ్యక్తిత్వం వికాసం కోసం కృషి చేయాలని, పిల్లలు మేధావితనం పెంచుకొని శాస్త్రీయ దృకృథం అలవర్చుకోవాలని అన్నారు. సివి రామన్ యువతలో స్ఫూర్తి నింపాడని, విద్యార్థినీ, విద్యార్థులు రామన్‌ను స్పూర్తిగా తీసుకొని, సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని, శాస్త్రీయ దృకృథాన్ని అలవర్చుకొని, శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, దారం రామచంద్రం, పోతురాజు రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలంలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. మొదటి రోజు తెలుగు పరీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 71 మంది విద్యార్థులకు 69 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం ఆధ్వర్యంలో పరీక్షలకు ఏర్పాట్లు చేశారు.



మంథని వార్త

# మహిళల అభ్యున్నతి కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీ

## ఆరుగ్యారెంటీలను అమలు చేస్తున్న ప్రభుత్వం.. కాంగ్రెస్ నాయకులు



మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళా అభ్యున్నతి కోసం అంకితభావంతో కృషిచేస్తుందని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని మంథని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలెండర్,200యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం గ్యారెంటీ పథకాలను అమలు చేసిన నేపథ్యంలో బుధవారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఎస్సీలకు ఉచిత కరెంట్ ఇవ్వటం జరిగిందని తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత తొలగించారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా ఉన్న మంత్రి శ్రీధర్‌బాబు రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగానే నేడు మరో రెండు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు, మహిళలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచారకన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్,మాజీ ఎంపిటిసిలు ఒడ్నాల ప్రవళిక, కుడుదుల వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, నాయకులు నూకల బానయ్య, వర్ధవేన మోహన్‌యాదవ్, ఎరుకల ప్రవీణ్, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, పెంటరి రాజు, ఆజీంఖాన్, ఎజాజ్, మార్వాక నిహారిక, నామని సుగుణ, సింగారపు కిష్టయ్య, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌కు మరో షాక్

## ఈ సారి కోర్టుద్వారా ఎదురు దెబ్బ

మంథని - ప్రభాతవార్త

మంథని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజకు న్యాయస్థానం రూపంలో మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల బిఆర్ఎస్ కౌన్సిలర్లు పార్టీ మారి మున్సిపల్ చైర్‌పర్సన్‌ను ఆ స్థానం నుండి తొలగించి బారీ షాక్ ఇవ్వగా ఓ ప్రైవేట్ కేసులో మంథని న్యాయస్థానంలో డిశ్చార్జ్ పిటిషన్ వేయగా దానిని న్యాయమూర్తి డిస్మిస్ చేయటంతో మరోషాక్ తగిలింది. వివరాలు ఇలా ఉన్నాయి 2015లో అప్పటి ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ ఇంటిపైన దాడి హత్యాయత్నం కేసులో అప్పటి సర్పంచ్ పుట్ట శైలజతో పాటు అప్పటి పంచాయితీ కార్యదర్శి మేకల కిషోర్‌బాబు, అప్పటి ఎస్సై షేక్ మస్తాన్, సర్పంచ్ పిఏ రామస్వామితో పాటు 12మందిపైన ఇనుముల సతీష్ ప్రైవేట్ కేసు నమోదు చేశారు. ఇట్టి కేసులో క్రిమినల్ ఎంపి నంబర్ 91/ 2019లో న్యాయస్థానంలో విచారణ జరిపి వీరందరిపైన పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు హాజరు కావాలని అప్పటి న్యాయమూర్తి సమన్ల జారీ చేశారు. కాగా 8సంవత్సరాలుగా కేసు వాయిదాకు తిరుగుతూ నిందితులుగా ఉన్న వారు డిశ్చార్జ్ పిటిషన్ 2019లో ధాఖలు చేయగా దీనిపైన ఇనుముల సతీష్ తరుపున సూరయ్యపల్లి గ్రామానికి చెందిన క్రిమినల్ న్యాయవాది ఆర్ల నాగరాజు వాదనలు వినిపించగా ఇట్టి వాదనలు విన్న కోర్టువారు పుట్ట శైలజ వేసిన డిశ్చార్జ్ పిటిషన్ కొట్టివేస్తూ మార్చి 12నుండి ట్రయల్‌షెడ్యూల్ నిర్వహించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసినట్లు సతీష్ తరుపున న్యాయవాది ఆర్ల నాగరాజు తెలిపారు.

# ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం



మంథని - ప్రభాతవార్త

ఇంటర్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ప్రథమ భాష పరీక్షలు తెలుగు,హిందీ, ఉర్దూ, సంస్కృతం పరీక్షలకు హజరైయ్యారు. భాగంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల, బాలుర కళాశాలలో పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష కేంద్రాల్లో స్థానిక ప్రభుత్వ బాలికల, బాలుర, గిరిజన, సాంఘీక సంక్షేమ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాశారు. బుధవారం జరిగిన ప్రథమ సంవత్సరం పరీక్షల్లో బాలికల కళాశాలలో 201మంది విద్యార్థులకు గాను 19మంది విద్యార్థులు బాలుర కళాశాలలో 176మంది విద్యార్థులకు గాను 36మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బోయినిపేట నాగులమ్మ దేవాలయానికి రూ.20వేల విరాళం



మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట గ్రామంలోని నాగులమ్మ దేవాలయానికి కీ॥శే॥ చందుపట్ల సీతారాంరెడ్డి స్మారకార్థం ఆయన మనుమడు చందుపట్ల కరిష్మా అమిత్ బుధవారం నాగులమ్మ దేవాలయాన్ని సందర్శించి పూజలు చేసి దేవాలయం అభివృద్ధికి విరాళం అందించారు. ఈ సందర్భంగా దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు కరిష్మా అమిత్‌లను శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సంకటాలు తొలగించే సంకష్టహార చతుర్థి

## అందంగా ముస్తాబు చేసిన గణపతి దేవాలయం



మంథని - ప్రభాతవార్త

సంకటాలు తొలగించే సంకష్టహార చతుర్థి వేడుకలను బుధవారం మంథని పట్టణంలోని మహాగణపతి దేవాలయంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతినెల పౌర్ణమి తరువాత వచ్చే చవితి తిథిరోజున సంకష్టహార చతుర్థి వస్తుంది. ఈరోజు ఉపావాస్య దీక్ష చేపట్టితే జీవితంలో ఎదుర్కొంటున్న సంకటాలు అన్ని తొలగిపోతయాని భక్తుల్లో నమ్మకం ఉంది. ఈ సందర్భంగా దేవాలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆలయ పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి రైతులకు న్యాయం చేయాలని తహశీల్దార్ కు వినతి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ బి. యాకన్న కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ తో పాటు రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... దేశానికి అన్నం పెట్టే రైతు బిడ్డలకు స్వామినాథన్ కమిషన్ సర్వే ప్రకారం రైతులు వాడే రసాయన ఎరువులకు విపరీతమైన ధరలు పెరగడం వలన రైతుకు గిట్టుబాటు ధరలు లేక అప్పులపాలై ఎంతో మంది ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి పది రోజుల నుండి ఢీల్లీలో ఆందోళన చేస్తున్న రైతు సంఘాలకు మద్దతుగా బుధవారం పెద్దపల్లి జిల్లా శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కృషితోటి రైతులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు సెల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ర్యాలీకి మద్దతుగా ఎమ్మార్వో కు కేంద్ర



ప్రభుత్వం రైతు పండించే పంట ఆరు నెలల కష్టపడి రాత్రింబవళ్ళు పనిచేస్తే రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదని ఎమ్మార్వో ద్వారా కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల సత్యం, గడ్డం గణేష్, కొప్పుల నాగార్జున, కోషాన సదానందం, పాలంపల్లి రాంరెడ్డి, మద్దుల నాగయ్య, కొప్పుల సురేష్, ఆరెల్లి కుమార్, కొప్పుల రాజయ్య, తొట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులు పరీక్షకు 264 మొత్తం విద్యార్థుల సంఖ్య ఉండగా,252 మంది పరీక్షకు హాజరయ్యారని ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు. అలాగే ఫ్లైయింగ్ స్క్వాడ్ సిహెచ్ మదర్ తనిఖీ చేశారని ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు. పరీక్ష ప్రాంతానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీస్ అధికారుల తెలిపారు.



# బాలికల పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ బసిరుద్దీన్ మధ్యాన్న భోజనం పరిశీలించి వారానికి మూడు కోడిగుడ్లు విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. అనంతరం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నమూనాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పదోవతరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయంలో ఘనంగా 15వ వార్షికోత్సవ పూజలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం ముక్కోటి దేవతలకు పుట్టినిల్లుగా బాసిల్లుతుంది. గత నెల రోజులుగా పట్టణంలోని ఆలయాలలో వార్షికోత్సవ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మిగణపతి శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ఉదయం 5గంటల నుండి 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు, కిషోరాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5గంటలకు ఖాగడ హారతితో ప్రారంభమైన పూజలు గణపతి హోమం, ఆవాహిత పూజ, ఆవాహనం, బలిహారణం 18రకాల అభిషేకాలు, పుష్పా ర్చనలు ఆలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్న హారతి, మహాఅన్నదాన కార్యక్రమం



నిర్వహించగా, శిరిడి సాయిబాబా దర్శనం కోసం పట్టణంలోని ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఇదే రోజు సంకష్టహరి చతుర్థి పర్వదినం కావడంతో.. ఆలయం శీలీలోని వినాయకునికి అష్టభిషే కాలు నిర్వహించారు. సాయంత్రం పల్లకి సేవ, ఊరేగింపు కార్యక్ర మాలను ఆలయ కమిటీ నిర్వా హకులు కన్నుల పండుగగా నిర్వహించారు.

# కమలాపూర్ లో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం



కమలాపూర్, ప్రభాత వార్త:

ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కాగా బుధవారం నుంచి పరీక్షలు మార్చి 19 వరకు జరుగుతాయి. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. అందులో భాగంగా హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అరగంట ముందుగానే విద్యార్థులు ఎగ్జామ్స్ సెంటర్లకు చేరుకున్నారు. రెండు సెంటర్లలో మొదటి రోజు 465 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. రెండు సెంటర్లలో మండలంలోని ఎంజెపి బాయ్స్, గర్ల్స్ జూనియర్ కళాశాల, కస్తూర్బా గురుకుల పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులు రెండు సెంటర్లలో పరీక్షలు రాశారు. పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమల్లో ఉంచి పకడ్బందీగా మొదటి రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తెలంగాణ మోడల్ స్కూల్ నందు 226 మంది విద్యార్థులకు గాను 224 మంది పరీక్షకు హాజరుకాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎగ్జామ్స్ సెంటర్ చీఫ్ సూపరిండెంట్లు రాజ్ కుమార్, జి. అనిత, డిపార్ట్మెంట్ ఆఫీసర్ లు రవీందర్, జగన్ నాయక్ లు తెలిపారు. పరీక్ష సెంటర్లను సిఐ సంజీవ్, పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు వారు తెలిపారు.

# వావిలాలలో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ప్రజాహిత యాత్ర ఏర్పాట్లు




జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ అసెంబ్లీ పరిధిలో 29వ తారీఖు రోజున సాయంత్రం జమ్మికుంట మండలంలోని వావిలాలలో ప్రజాహిత యాత్ర ఏర్పాట్లని బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, మండల ఇంచార్జీ పుప్పాల రఘు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, నాయకులు వీరగోని రాజన్న, పొన్నం తిరుపతి, ఆకుల రమేష్, పుల్లూరు ఈశ్వర్, కంకణాల స్వరూప రాణి, ఆనుకూరి రమణా రెడ్డి, మైనకంటి వెంకట రెడ్డి, తుడి గణేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం..



జమ్మికుంట, ప్రభాత వార్త:

సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల జమ్మికుంటలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వివిఎస్ జనార్దన రావు, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు గతంలో ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో గమనించినప్పటికి ఈ పాఠశాలలో సుమారు 100 కు పైగా ఎగ్జిబిషన్ ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ టీచర్లను ప్రత్యేకించి అభినందించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు పట్టణంలోని 13 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి సుమారుగా 1000 మంది విద్యార్థులు తిలకించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం, సైన్స్ ఉపాధ్యాయులు వి. స్రవంతి, కె. ప్రతిభ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబివి విద్యార్థులకు " నిల్ బట్టే సనాటా " సినిమా ప్రదర్శన

జమ్మికుంట, ప్రభాత వార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం కేజీబివి జమ్మికుంట నందు విద్యార్థులకు " నిల్ బట్టే సనాట " అనే సందేశాత్మక సినిమాని ప్రదర్శించడం జరిగిందని జమ్మికుంట మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు బుధవారం కేజీబివిలో ఈ సినిమాను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. పని మనిషి పిల్లలు పని మనుషులుగా కాకుండా కలెక్టర్ కావచ్చని అనే ఇతివృత్తంతో గొప్ప



సందేశంతో ఈ సినిమా కూడి ఉన్నదని తెలిపారు. అదే విధంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉన్నట్లయితే గొప్ప విజయాన్ని పొందవచ్చు అనేటువంటి సూచన కూడా ఈ చిత్రంలో ఇచ్చారని తెలిపారు. దీనిని పిపుల్ ఫర్ ఇండియా నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ నుండి జీ. అరవింద్ వైస్ ప్రెసిడెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబివి స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, ఉపాధ్యాయినులు, 210 మంది విద్యార్థినీలు తిలకించారని తెలిపారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు



పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు జ్యోతి, వేణుగోపాల్, శ్రీలత, అనురాధ ఆధ్వర్యంలో వృధా వస్తువులతో సైన్స్ పరికరాలు తయారు చేశారు. విద్యార్థులచే మూత్ర పిండాల నమూనా, ద్రవాభిసరణ క్రమత, శ్వాసక్రియ వ్యవస్థ వివిధ రకాల సైన్స్ నమూనాలను తయారు చేశారు. విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్, ఉపన్యాస, వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనభరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయులు లచ్చయ్య, తిరుపతి, శ్రీనివాస్, అప్రోజ్, జహన్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచికి సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కల్లూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం అనేక సేవలందించినందుకు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల బృందం మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్యను బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నర్సయ్య,ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు

# పాడి రైతుకు చెక్కు అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మందుల వెంకట్రాములు అనే రైతు పాడి గేదె ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించగా క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ 40వేల రూపాయల చెక్కును ఎంపీపీ తోట నారాయణ సమక్షంలో పాడి రైతుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ రూరల్ ఎఈ భూక్య శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు గంగారెడ్డి,దేవస్థాన డైరెక్టర్ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మార్కెట్ లో పెరిగిన పత్తి ధరలు.. పత్తి గరిష్ట ధర రూ. 7400

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో బుధవారం పత్తి ధరలు పెరిగాయి. ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పత్తి ధరలు ఈ సంవత్సరం ప్రారంభం నుండి ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు నిరాశలో ఉన్నారు. కానీ బుధవారం రైతులు విడి పత్తిని 70 వాహనాలలో 934 క్వింటాళ్ళ విడి పత్తిని విక్రయానికి తీసుకురాగా పత్తి గరిష్ట ధర రూ. 7400, మోడల్ ధర రూ. 7200, కనిష్ట ధర రూ. 6400 కు వ్యాపారులు కొనుగోలు చేశారు. 3 మంది రైతులు 5 క్వింటాళ్ళ పత్తిని సంచులలో తీసుకురాగా గరిష్ట పత్తి ధర రూ. 6400, మోడల్ ధర రూ. 6000, కనిష్ట ధర రూ. 6000 చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారని మార్కెట్ కార్యదర్శి రెడ్డినాయక్ తెలిపారు.

# సిఎంను మర్యాదపూర్వకంగా కలిసి రామగుండం ఎమ్మెల్యే


గోదావరిఖని, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని సెక్రెటేరియట్‌లో పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎం.దాన కిషోర్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేశారు. రామగుండం నియోజక వర్గం అభివృద్ధికి 126 కోట్ల రూపాయలు కేటాయించిన శుభ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



# గవర్నర్ చే గోల్డ్ మెడల్ అందుకున్న చిలుక సాత్విక్

**మల్యాల, ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన చిలుక సాత్విక్ బుధవారం రాష్ట్ర గవర్నర్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఛాన్స్‌లర్ తమిళ సై సౌందర రాజన్ ద్వారా గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఎంటెక్ స్ట్రక్చరల్ ఇంజనీర్ ఐన చిలుక సాత్విక్ హైదరాబాద్ లో రవీంద్ర భారతిలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ 16వ స్నాతకోత్సవం సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ చదివిన సాత్విక్ వాస్తు శాస్త్రం ఆర్కిటెక్చర్ పిజీలో యూనివర్సిటీ గోల్డ్ మెడల్ కు ఎంపికయ్యారు. ఈ మేరకు సాత్విక్ కు యూనివర్సిటీ ఛాన్స్‌లర్ రాష్ట్ర గవర్నర్ అయిన తమిళ సై సౌందర రాజన్ తో పాటు వైస్ ఛాన్స్‌లర్ తంగెడ కిషన్ రావు చేతుల మీదుగా స్వర్ణ పథకంతో పాటు ప్రశంస పత్రం, పిజీ పట్టాను అందుకున్నారు. ఇదిలా ఉండగా చిలుక సాత్విక్ గత 2022 లో కూడా కూకట్‌పల్లి జేఎన్‌టియూ లో జరిగిన కార్యక్రమంలో 10వ స్నాతకోత్సవం లో సివిల్ ఇంజనీరింగ్ లో జేఎన్‌టియూ యూనివర్సిటీ గోల్డ్ మెడల్ ను కూడా రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై ద్వారా అందుకోవడం విశేషం. రెండేళ్ళలో రెండుసార్లు గవర్నర్ చేత గోల్డ్ మెడల్ పొందడం తో పాటు ఇటీవల ఆల్



ఇండియా అసోసియేషన్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ వారు నిర్వహించిన ఇంజనీరింగ్ అవార్డ్స్ కార్యక్రమంలో సాత్విక్ ఉత్తమ ఇంజనీరింగ్ 2023 కు అవార్డు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# మీ కాళ్లపై మీరు నిలబడేలా సాయం చేస్తా



- ఇక్కడ అన్ని అవకాశాలున్నాయి...కుటుంబాలతో ఆనందంగా గడుపాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు
- గల్ఫ్ జైలు నుంచి విడుదలై వచ్చిన వారికి భరోసా

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మీ కాళ్లపై మీరు నిలబడేలా తాను వ్యక్తిగతంగా సాయం చేస్తానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు గల్ఫ్ జైలు నుంచి విడుదలై వచ్చిన వారికి భరోసా ఇచ్చారు. బుధవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో ఇటీవల గల్ఫ్ జైలు నుంచి విడుదలై వచ్చిన వారితో కెటిఆర్ కలిసి మాట్లాడారు. గత 18 సంవత్సరాలుగా దుబాయ్ దేశంలోని జైలులో ఉండి విడుదలై వచ్చిన గ్రామస్తులు శివరాత్రి మల్లేశం, రవి కుటుంబాలను కెటిఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా జైలు నుంచి విడుదలైన మల్లేశం, రవిలు మాట్లాడుతూ మీరు లేకుంటే మా కుటుంబాలను చూసే వాళ్లం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం మీకు రుణపడి ఉంటామని బాధితులు పేర్కొన్నారు. బాధితులు వారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు కెటిఆర్ ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ జైలులో ఉన్న బాధితుల విడుదల కోసం చాల మంది కృషి చేశారని తెలిపారు. తాను కేవలం పరామర్శకు రాలేదని ఏండ్ల తరబడి జైలులో ఉండి వచ్చిన వీరికి ఇక్కడ ఏం చేయాలో తెలియని పరిస్థితి ఉంటుందన్నారు. వీరంత వారి కాళ్లపై వారు నిలబడేలా తాను వ్యక్తిగతంగా సాయం చేస్తానని కెటిఆర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడ గల్ఫ్ బాధితులకు సహాయం చేయాలని కోరారు. గల్ఫ్ దేశంలో ఉండే తెలంగాణ వారు ఏజంట్ల చేతిలో మోసపోయి అక్కడ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ఇక్కడ పుష్కలంగా అవకాశాలు ఏర్పడ్డయాని ఎక్కడెక్కడివారో వచ్చి మన దగ్గర పని చేస్తున్నారని తెలిపారు. గల్ఫ్ పోవాలనుకునే యువకులు ఇక్కడే తమ కుటుంబాలతో ఉండి సంతృప్తికర జీవితం గడుపాలని కోరారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో దశాబ్దాలుగా వ్యవసాయం లేక భూమి ఉన్న నీరు లేక లక్షలాది మంది కుటుంబాలను విడిచిపెట్టి గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణలో వ్యవసాయం బాగా అయిందని ఇక్కడే ఉండి పని చేసుకోవాలన్నారు. గల్ఫ్ దేశంలో గత 18 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్న వీరి జీవితాలే మనకు ఉదాహరణ అన్నారు. మన దగ్గర అన్ని అవకాశాలున్నాయని మన వాల్లతో ఆనందంగా ఉండాలన్నారు. 2011లో జైలులో ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని దీంతో నేపాల్‌కు వెళ్లి బ్లడ్‌మనీ 15 లక్షల రూపాయలు ఇప్పామన్నారు. వెంటనే విడుదల అవుతారని అనుకున్నప్పటికి దురదృష్టవశాత్తు అక్కడి చట్టాల వలన ఆలస్యం జరిగిందన్నారు. ఏడు సంవత్సరాల శిక్షకంటే ముందు రావడం సంతోషకరమన్నారు. జైలు జీవితం గడిపి వచ్చిన వీరందరికి స్వయం ఉపాది కోసం తాను సాయం చేస్తానని కెటిఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, కౌన్సిలర్ సత్యనారాయణ, నాయకులు బొల్లి రామ్మోహన్ తదితరులున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త:** నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయిన ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో ఉన్న పరీక్ష కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సందర్శించి, పోలీస్ బందోబస్తు, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష నిర్వహణకు అధికారులు తీసుకుంటున్న చర్యలను పర్యవేక్షణ చేసి, అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్ అన్ని మూసివేయాలని అన్నారు. పరీక్షా సెంటర్స్ వద్ద ప్రజలు గుమిగూడవద్దని, ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు.

## అవినీతి ఆరోపణలపై మంథని సిడిపివో సరెండర్

- ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**మంథని - ప్రభాతవార్త:** మంథని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి పద్మశ్రీ పైన వచ్చిన పలు ఫిర్యాదులపైన ఉన్నతాదికారులు విచారణ జరిపి విచారణ అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా బుధవారం సిడిపివో పద్మశ్రీని రాష్ట్ర మహిళా శిశుసంక్షేమ శాఖ డైరక్టర్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. మంథని సిడిపివోగా 8 సంవత్సరాల నుండి ఇక్కడే విధులు నిర్వహిస్తున్న సిడిపివో పద్మశ్రీ పైన అనేక ఫిర్యాదులు గతంలో వచ్చినను ఉన్నతాదికారులు పట్టించుకోలేదు. కాగా ఇటీవల ఇద్దరు సూపర్‌వైజర్లు జిల్లా కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదుతో సిడిపివోపైన విచారణ జరిపిన ఉన్నతాధికారులకు అనేక ఫిర్యాదులు రావటంతో పాటు ఆమె చేసిన అవినీతి వ్యవహారం బయటపడటంతో వారి నివేదిక ఆధారంగా కలెక్టర్ సిడిపివోను సరెండర్ చేశారు. గత 8సంవత్సరాలు అప్పటి అధికార పార్టీకి చెందిన కొంతమంది ప్రజాప్రతినిధుల అండదండలతో కిందిస్థాయి సిబ్బందిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన సిడిపివోను రాష్ట్ర కార్యాలయానికి సరెండర్ చేయటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఠాణాను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

- పలు రికార్డుల పరిశీలన
- శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలి
- రామగుండం సిపి శ్రీనివాస్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రైటర్ రూమ్, సుల్తానాబాద్ మండల మ్యాప్‌ను, క్రైమ్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని, సర్కిల్ పరిధిలో టేకం రామారావుపై 60 కేసులు నమోదయ్యాయని, అతనిపై సీరియస్‌గా యాక్షన్ తీసుకుంటామని, అతన్ని పట్టుకొని కౌన్సెలింగ్ చేస్తామని సిపి తెలిపారు. మాల్ ప్రాక్టీస్‌కు టీచర్లు ఎవరూ ఆలోచన చేయవద్దని హెచ్చరించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సిఐ జగదీష్ ఏర్పాటు చేసిన షటిల్ గ్రౌండ్, క్రికెట్ గ్రౌండ్‌ను సిపి ప్రారంభించారు. కాసేపు షటిల్ ఆడి, క్రికెట్ బౌలింగ్ చేశారు. సిపి వెంట గోదావరిఖని ఎసిపి మడత రమేష్, సుల్తానాబాద్ సిఐ జగదీష్, ఎస్ఐ వినీత తదితరులున్నారు.

## ఒక యజ్ఞంలా ప్లాస్టిక్‌ను నిర్మూలించాలి

- విద్యార్థుల్లో చైతన్యం రావాలి - అప్పుడే మార్పు సాధ్యం
- ఎవరికి వారే అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్,ప్రభాతవార్త:** ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను ఒక యజ్ఞంలా భావించి ప్రజలు పూర్తిగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లాస్టిక్ కవర్ల వాడకం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు జిల్లాస్థాయి నాటక ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు పర్యావరణ, అటవీ, శీతోష్ణస్థితి మంత్రిత్వ శాఖ, జాతీయ హరితదళం ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కవర్లను అందరూ పూర్తిగా నిషేధించాలని పేర్కొన్నారు. దీనిపై విద్యార్థుల్లో చైతన్యం రావాలని, తల్లిదండ్రులకు ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల నుంచి మార్పు వస్తేనే ఏదైనా సాధ్యమవుతుందని, ప్రతిజ్ఞ తీసుకొని ఎక్కడికక్కడ ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నివారించాలని పేర్కొన్నారు. మార్కెట్, షాపింగ్‌కు వెళ్లే సమయంలో కవర్లకు బదులు బ్యాగులు తీసుకెళ్లేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లతో హాని కలుగుతుందనే ప్రభుత్వం నిషేధించిందని, అందరి రక్షణ కోసం వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఇందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని 30 పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు నాటక ప్రదర్శన పోటీలకు హాజరయ్యారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలనే అంశంపై నిర్వహించిన నాటక ప్రదర్శన పోటీలను కలెక్టర్ తిలకించారు. చాలా బాగా ప్రదర్శించారని విద్యార్థులను అభినందించారు. జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, హరిత దళం ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.విద్యాసాగర్, న్యాయ నిర్ణేతలు గాజుల రవీందర్, సదయ్య, స్వదేశ్ కుమార్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## కాండం తొలిచే పురుగు, అగ్గి తెగులు పై రైతులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వ్యవసాయ అధికారి వాణి

**మల్యాల, ప్రభాత వార్త:** యాసంగి లో రైతులు వేసిన వరి పై తగు జాగ్రత్తలు తీసుకుంటేనే పంటల దిగుబడి అనుకున్న విధంగా వస్తుందని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి డి. వాణి అన్నారు. బుధవారం మల్యాల మండలం గొర్రె గుండం గ్రామంలో రైతులు వేసిన వరి పంటల క్షేత్రస్థాయి పరిశీలన జరిపి మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటి వరకు మూడు లక్షల వరి సాగు చేయడం జరిగిందని, సాగు చేసి 50 నుండి 60 రోజులు దాటినందున రెండవ దఫా యూరియా లేదా పొటాస్ ను రైతులు పొలాలలో వినియోగించాలన్నారు. ముఖ్యంగా ఈ తరుణంలో వరి పొలాలకు కాండం తొలిచే పురుగుతో పాటు అగ్గి తెగులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున నివారణకు రైతులు అప్రమత్తతతో నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రశాంత్ తో పాటు రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

– ట్రస్మా అధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త:

విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ట్రస్మా మండలశాఖ అధ్యక్షులు గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గుర్రం ఆనందరెడ్డి అన్నారు. ఈ మేరకు పాఠశాలలో నిర్వహించిన సైన్స్ వేడుకలలో భాగంగా ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి ప్రయోగాలను చేయడం వలన వారిలో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభ బహిర్గతమౌతుందని తెలిపారు. విద్యార్థి స్థాయినుండి సృజనాత్మకతను వెలికి తీసేందుకువిద్యార్థులు సమయం కేటాయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను ఆయన సందర్శించి వాటి పనితీరును అడిగితెల్సుకుని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ వేడుకలు



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంతోపాటు మండలంలోని పలు పాఠశాలలో జాతీయ స్థాయి సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో, రెవెల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను సంబందిత పాఠశాల ప్రిన్సిపాళ్లు సందర్శించి వాటి పనితీరును విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కోల రమేష్, రెవెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముల్కల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విన్నర్స్ పాఠశాలలో సైన్స్‌డే వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:

సైన్స్ పితామహుడు నోబెల్ బహుమతి అవార్డు గ్రహిత సర్ సివి రామన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని విన్నర్స్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సైన్స్ పరికరాలను తయారు చేసుకువచ్చి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు గజ్జెల నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మహిళ కాంగ్రేస్ ఆద్వర్యంలో మహిళలు సంబరాలు



గంగాధర,ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం చేపట్టిన హామీలలో బాగంగా మరో రెండు గ్యారెంటీలను నెరవేర్చడంతో గంగాధర మండలం మహిళ కాంగ్రేస్ అధ్యక్షురాలు మంత్రి లత ఆద్వర్యంలో మంధురానగర్ చౌరస్తాలో మహిళలతో ప్రత్యేక సంబరాలు జరుపుకున్నారు.5వందల గ్యాసస సిలెండర్,2వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిచడంతో రోడ్డుపై గ్యాస్ సిలిండర్‌తో చాయి పెట్టి మహిళ అభ్యున్నతికి పాటుపడిన ప్రభుత్వం అని కొనియాడారు.సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిశేఖం చేశారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రేసన పార్టి అధ్యక్షులు పురుమల్ల మనోహర్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షురాలు తోట సంధ్య,జిల్లా నాయకులు రామిడి రాజిరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, రోమాల రమేష్,బాస్కర్ గంగన్న,స్వామి,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు పనులతో విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చు

మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్



గంగాధర,ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతో పాటు ప్రాజెక్టు పనులు చేస్తూ సృజనాత్మకతను పెంపొందింపకోవచ్చుని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ అన్నారు. గంగాదర మండలం మధురానగర్‌లోని వివేకానందా లిటిల్ జీనియర్ పాఠశాలలో సైన్సుదినోత్సవం పురస్కరించుకొని వేడకలు జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. వివిధ రూపాలలో తయారు చేసిన చంద్రయాన్‌3,గ్రీన్‌హౌస్,వాటర్‌సైకిల్ వంటి ప్రాజెక్టులు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.లక్ష్మారెడ్డి,ప్రిన్సిపాల్ ఉషారాణి,విద్యార్థుల తల్లీతండ్రులు పాల్గొన్నారు.

## ఎల్ఒసి అందజేత

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని వన్నారం గ్రామానికి చెందిన గొల్లపల్లి అంజనికుమార్ కు గుండెకు సంబందించిన ఆపరేషన్ కొరకు 1,50,000 వేల రూపాయల ఎల్ఒసిని బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఇక్కడ వన్నారం ఎంపిటిసి సభ్యులు జవ్వాజి హరీష్ తదితరులు ఉన్నారు.

## వాలిబాల్, హ్యాండబాల్ పోటీలకు రామడుగు క్రీడాకారుడు

రామడుగు ప్రభాతవార్త:



ఈనెల 26 నుండి మార్చి 2 వరకు జరిగే వాలీబాల్ హ్యాండ్‌బాల్ క్లసర్ ఆల్ ఇండియా 72వ పోలీస్ గెమ్స్ నాగపూర్‌లో జరిగే టోర్నమెంట్‌కి 13వ బెటాలియన్ రామడుగు మండల కేంద్రానికి చెందిన జాతీయ సీనియర్ హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు అనుపురం సాయిక్రిష్ణ అత్యంత ప్రతిభ కనబర్చి తెలంగాణ పోలీస్ హ్యాండ్‌బాల్ జట్టు తరుపున నాగపూర్ లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వరరావు బసరవేణి లక్ష్మణ్ పోలీస్ అదికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సాయిక్రిష్ణ ఎంపిక పట్ల డివైఎస్ఒ శ్రీకాంత్ రెడ్డి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్ ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్‌కుమార్, రమణారావు, ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేష్, ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం బాధ్యులు, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రణాళికతో చదివితే ఉన్నత విజయాలు సాధించవచ్చు

పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం

గంగాధర,ప్రభాతవార్త..



విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ ప్రణాళికతో చదివితే ఉన్నత విజయాలు సాధించవచ్చునని నరేంద్ర విద్యాలయం హైస్కూల్ యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల రెడ్డిలు అన్నారు.పాఠశాలలో బుధ వారం ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు.ప్రతి వ్యక్తి ఉన్నతంగా ఎదగాలంటే విద్యార్థి దశనుండి క్రమశిక్షణ అలవర్చుకున్నపుడే విజయాల సాధించగలుగుతార న్నారు.చెడు,వ్యసనాలకు లోను కాకుడదని అన్నారు.ప్రతి వ్యక్తిలో ఒక నైపుణ్యం ఉంటుందని అన్నారు. గురువులను,పెద్దలను మంచి గౌరవంతో చూడాలన్నారు.ఆ సందర్భంగా బౌతిక శాస్త్రవేత్త సివి రామన్ జన్మదినం పురస్కరించుకొని అతన ఆవిస్కరణలను కొనియాడారు.విద్యార్థులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు స్పూర్తిదాయకంగా చదువుకోవాలని అన్నారు.విద్యార్థులు చేసిన నృత్యాలు,నాటికలతో హస్యాన్ని పంచుకున్నారు.ఆ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకబృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

– సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, వైస్ చైర్మన్ ఏలువాక కొంరయ్య

– పదవీ బాధ్యతలు స్వీకరించిన సింగల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల పరిధిలోని రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, వైస్ చైర్మన్ ఏలువాక కొంరయ్య అన్నారు. బుధవారం ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, వైస్ చైర్మన్ ఏలువాక కొంరయ్య పదవీ బాధ్య తలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు సూచనల మేరకు రైతు సమస్యల పరిష్కారం కోసం పని చేస్తామని అన్నారు. అవినీతి, అక్రమాలకు తావివ్వకుండా పారదర్శకంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, డైరెక్టర్లు పదవీ బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, వైస్ చైర్మన్లను సన్మానిం చారు. మాజీ జడ్పీటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మాజీ జడ్పీటిసి నాగినేని జగన్మోహన్ రావు, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, చారి, గోపాల్ రావు, లక్కం ప్రభాకర్, సిఇఒ ప్రసాద్ తదితరులున్నారు.

## మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. తెలుగు, సాంస్కృతం పరీక్షలు మొదటి రోజు జరుగగా, తెలుగు పరీక్షకు 173 మందికి గాను 157 మంది హాజరు అయ్యాయి. 16 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా సాంస్కృతం పరీక్షకు మొత్తం ముగ్గురికి గాను ముగ్గురు పరీక్షకు హాజరయ్యారు. వొకేషన్‌లో జిఎఫ్‌సి పరీక్షకు 23 మందికి గాను 18 మంది హాజరు కాగా, ఐదుగురు గైర్హాజరు అయ్యారు. మొత్తం పరీక్షకు 199 మందికి గాను 178 మంది హాజరు కాగా, 21 మంది గైర్హాజరు అయినట్లు ముత్తారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ బాన్సీలాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పురస్కారాన్ని అందుకున్న సాహితివేత్త డాక్టర్ కందేపి రాణిప్రసాద్



సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ః

ప్రముఖ బాల సాహితవేత్త డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ సత్యబామ పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో సత్యబామ పురస్కారాన్ని రాణి ప్రసాద్ అందుకున్నారు. గొనె వెంకటేశ్వర్ సేవ సంస్థ ఆద్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకుని సాహితి రంగంలో డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ పురస్కారానికి ఎంపికయ్యారు. అధ్యాత్మిక వేత్త ప్రవచన కర్త అనంత లక్ష్మీ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రాణి ప్రసాద్ బాల సాహిత్యంలోను, సైన్స్ రచనలో, యాత్ర సాహిత్యలోనూ ఎంతో సాహిత్య సేవలు చేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా బాల సాహిత్యంలో ఎన్నో ప్రయోగాలు చేస్తూ పిల్లల కోసం టీచింగ్ ఎయిడ్స్ తయారు చేస్తున్నారు. రాణి ప్రసాద్ పురస్కారం అందుకోవడం పట్ల పలువురు సాహితివేత్తలు అభినందనలు తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరిక్షలు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంటర్‌మిడియట్ మొదటి సంవత్సరం పరిక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 3858, వొకేషనల్ విద్యార్థులు 451 మందికి 3704 విద్యార్థులు 421 మంది పరిక్షలుకు హజరయ్యారని,184 మంది గైహజరయ్యరని డిఐఈవో మోహన్ తెలిపారు.జిల్లా మొత్తం 18 సెంటర్‌లలో పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని పరిక్ష కేంద్రల వద్ద మౌళిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చిత్రపటానికి పాలభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజేపి పట్టణ శాఖ అధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ చిత్ర పటానికి బుధవారం పాలాభిషకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎంపి దిష్టి బొమ్మ దగ్ధం చేసినందుకు పట్టణ శాఖ అధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎంపిగారు మాటాలను తప్పడు ప్రచారం చేస్తు ప్రజలకు తప్పుడు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కైలాస్, నరేష్, రాజు, శ్రీహరి, సదానందం, బర్కం లక్ష్మి, ప్రభాకర్, విష్ణు, మురళి, అనందబాబు, సురేష్, శ్రీనివాస్, మధవి, రాజు, రాహుల్, బాలకిషన్, మల్లేశం, రామకృష్ణ, ప్రసాద్, పాల్గొన్నారు.



## పోరాటలతో సమస్యలు పరిష్కరం

మాజీ ఎమ్మెల్సి సీతారాములు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

కార్మికుల సమస్యలు పోరాటలతో పరిష్కరంచుకోవడం జరిగిందని ఎమ్మెల్సి సీతారాములు అన్నారు. బుధవారం పట్టణంలో సిఐటియి అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పవర్‌లూం యూనియన్,అసాములు సమన్వయ కమిటి అధ్వర్యంలో ర్యాలీ మహాధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్సి మాట్టాడుతూ సిరిసిల్ల కార్మికుల సమస్యల పరిష్కరంకు ఎన్నో పోరాటలు చేసి పరిష్కరించుకోవడం జరిగిందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేటిఆర్ ఎమ్మెల్యే పవర్‌లూం మంత్రిగా ఉన్న కార్మికుల సమస్యల కొసం పోరాటలు,ఉద్యమాలు చేయడంతో కోన్ని పరిష్కరం చేసుకోవడం జరుగుతుందని అన్నారు.కేటిఆర్ తీసుక వచ్చిన సంక్షేమ పథకాలు పోకుండా కార్మికుల పక్షన్న పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు.బిజేపి ప్రభుత్వం నాయకులు కార్మికుల కోసం పోరాటలు చేయలేదు, కేంద్ర ప్రభుత్వం కార్మికుల కోసం ఎలాంటి సంక్షేమ పథకాలు తీసుకరాలేదని అన్నారు.ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షభాన్ని నివారించి తక్షణమే బతుకమ్మ చీరాలు,ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి పెండింగ్ బకాయిలను సబ్సిడి విడుదల చేయాలని అన్నారు. అన్ని రంగాల కార్మికులు అసాములు అందరికి పని కల్పించాలని అన్నారు. అసాములకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ మహాధర్నలో రాష్ట్ర నాయకులు స్కైలాబ్ బాబు, కురపాలి రమేష్, ముషం రమేష్, కోడం రమణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పరిశుభ్రత పై దృష్టి సారించండి

-జిల్లా పంచాయతీ అధికారి లత



రామగిరి-ప్రభాతవార్త

గ్రామాలలో పరిశుభ్రత పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి డీపీఓ ఆర్ఎస్ లత అన్నారు.బుధవారం రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ లో ఆమె పర్యటించారు.గ్రామంలోని పల్లె ప్రకృతి వనం ను పరిశీలించారు.గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు.వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచించారు.మంథని డీఎల్‌పీఓ శంకర్,సెక్రెటరీ పూరెళ్ళ ఆకాశ్ ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ ఓదెలు

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన అడ్లూరి జయ లక్ష్మన్ దంపతుల కుమారుడు అడ్లూరి అశోక్ అలేఖ్య ల వివాహం పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామంలో జరుగగా,అదేవిధంగా వావిలాల కనకమ్మ రాజయ్య దంపతుల కనిష్ట పుత్రుడు వావిలాల లక్ష్మన్ లావణ్య ల వివాహం ఎలిగేడు మండల కేంద్రంలో జరుగగా ఈ వివాహ వేడుకల్లో నాగేపల్లి మాజీ సర్పంచ్ కొండవేణ ఓదెలు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట వేగోళపు శ్రీనివాస్,గద్దల శంకర్,ఎల్లే శంకర్,ఈదునూరి త్రిమూర్తి ఉన్నారు.

## అనారోగ్య బాధితుని వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి అందజేత

– మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన పొలవేని సతీష్ అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం సహాయం నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరగా, వెంటనే స్పందించిన మంత్రి సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం 2.50లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు మంత్రి వ్యక్తిగత సహాయకుడు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎల్ఓసిని సతీష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం కోరిన వెంటనే స్పందించిన ఎల్ఓసిమంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా సతీష్, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన బోడ రాజయ్య ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను బుధవారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చొప్పరి సంపత్ తదితరులున్నారు.

## బిరుదు కుటుంబానికి పరామర్శ



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు ఇటీవల గుండెపోటుతో మరణించగా, వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి రేండ్ల తిరుపతి పరామర్శించి, ఓదార్చారు. రాజమల్లు సతీమణి బిరుదు సుశీల, కటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి, రాజమల్లు చిత్ర పటం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజమల్లుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని, బడుగు, బలహీన వర్గాల నాయకుడిగా ప్రజల కోసం నిరంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని, నియోజక వర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంతో కృషి చేశారని అన్నారు. ఇందులో కుటుంబ సభ్యులు కుమారుడు, కోడలు సుల్తానాబాద్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా రాధాకృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, మాజీ వార్డు సభ్యుడు అమిరిశెట్టి తిరుపతి తదితరులున్నారు.

## రసూల్‌గూడెంలో చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ



**కట్టంగూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

కట్టంగూర్ మండలంలోని రసూల్‌గూడెం ప్రాథమిక పాఠశాల యందు బుధవారం స్థానిక స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలను బోధించారు.ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను మెమోంటోలతో సన్మానించారు. విద్యార్థిని, విద్యార్థులు తమకు కేటాయించిన విధంగా ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అయిటిపాముల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కక్కిరేణి భద్రీనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.అనిత, ఉపాధ్యాయురాలు కె.కవిత, సిఆర్‌పి అంబర్ల సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్



**కట్టంగూర్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్‌లో విద్యార్థిని విద్యార్థులచే సైన్స్ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి స్మృతికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైన్స్ డే ప్రాముఖ్యత గురించి సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్టు గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థి విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనశాలను ప్రధానోపాధ్యాయులు సహచర ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి నూతన ఆలోచనలతో అద్భుతమైన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మొత్తం162 అంశాలకు సంబంధించిన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. 6నుండి10వ తరగతి గల విద్యార్థులు ప్రదర్శనను ఆసక్తికరంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు ఆర్.జ్యోతి,టి.సునంద, వి.పద్మావతి, కె.మేరీ, సుజాత,వి.పద్మజా,యస్.సునీత,జి.రోహిణి ఉపాధ్యాయులు కే.బాలరాజు,బి.చిన్నచంద్రయ్య. ఏ.రాజేందర్, యం.ఎ. గఫూర్,కే.నర్సింహారెడ్డి,బి.యాదగిరి,మేడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**మహబూబాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త**

మండలంలోని బాబునాయక్ తండాకు చెందిన రైతులు తమకు నకిలీ విత్తనాలు విక్రయించారని గత మూడు రోజుల క్రితం ధర్నా చేసిన విషయం విదితమే. ఈ సందర్భంగా వరి విత్తనాలు ఆర్.ఎన్.ఆర్ 15048 రకం విత్తనాలు నకిలీవని వారు మండల వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డికి పిర్యాదు చేయగా ఈ మేరకు బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వరంగల్ నుండి శాస్త్రవేత్తలు వచ్చి వరి పోలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన తెది, వరి నారుపోసిన తేది, ఎరువుల వాడకం విషయాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కల కాడలను, వరి కంకులను పరిశీలించారు. సంబందిత నివేదికను వారం రోజుల్లోపు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ పరిశోధనలో వరి శాస్త్రవేత్త ప్లాంట్ బ్రీడర్ (ఆర్.ఎ.ఆర్.ఎస్ వరంగల్) శాస్త్రవేత్త బి.సతీష్‌చంద్ర, కెవికె మల్యాల కోఆర్డినేటర్ మాలతి, మహబూబాబాద్ డివిజన్ ఎడిఎ ఎం.లక్ష్మినారాయణ, ఎవో తిరుపతిరెడ్డి, రైతులు రాందాస్, సొంమ్లా, బాసు తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో బిజెపి విజయ సంకల్పయాత్ర



**డిండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

డిండి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో విజయ సంకల్పయాత్ర బుధవారం రోజున చేపట్టారు.ఈ సందర్భంగా సిర్పూరు శాసనసభ్యులు హరీష్‌బాబు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించి కేంద్రంలో మూడోమారు ప్రధానిగా నరేంద్రమోదీని చూడాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అమలుకానీ హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్‌రెడ్డి, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, స్థానిక ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ, మండలపార్టీ అధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు నూకల నర్సింహారెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, పోతెపాక సాంబయ్య, నక్క వెంకటేష్‌యాదవ్, సైదా, అంజియాదవ్, రాఘవ, సాయిగౌడ్, అమృత, అంజి, జింక తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో ఘనంగా సివి రామన్ జయంతి వేడుకలు



**డిండి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

సర్ సి.వి.రామన్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లిలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు సృజన, రమాదేవి, వేణు ఊపిరితిత్తుల పనితీరు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, చంద్రయాన్ 3 రాకెట్,గుండె పనితీరు, కిడ్నీల పనితీరు మొదలగు సైన్స్ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిట్స్ ను స్థానిక ప్రాథమిక పాఠశాల, ఎస్.వి.ఎస్ పాఠశాల విద్యార్థులు తిలకించి పులకించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, తిరుపతయ్య, జయరాజు, ప్రభావతి, లాల్ సింగ్, లెనిన్‌బాబు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

**నడిగూడెం, ఫిబ్రవరి28, ప్రభాతవార్త :**

స్థానిక శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించా. ఈ సందర్భంగా సైన్స్ ప్రదర్శనలో 60 మంది విద్యార్థులు వివిధ విభాగాలకు సంబంధించిన ప్రయోగాలను ఏర్పాటు చేశారు. వాటర్ సైకిల్ సిస్టం, మానవ శరీరంలో అవయవాల పనితీరుపై ఏర్పాటు చేసిన లైఫ్ సైకిల్ ప్రదర్శన ఆకట్టుకుంది. వీటితో పాటు త్రిడి హాలోగ్రామ్, రోబో, రాకెట్, కేటీఎం, లిఫ్ట్, లైట్‌హౌస్, తృణధాన్యాలతో ఏర్పాటు చేసిన ఆకృతులు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ సులోచన మాట్లాడుతూ .. విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకథను వెలికి తీసేందుకే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం ను విమర్శించే స్థాయి బండికి లేదు

**ఆర్యవైశ్య మండల ప్రధాన మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌బాబు**



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుండి రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రిగా ఎదిగిన పొన్నం ప్రభాకర్‌ను గల్లీ స్థాయి లీడర్ లాగా బండి సంజయ్ విమర్శించడం సిగ్గుచేటని ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు అన్నారు. బుధవారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర పాలకులు పార్లమెంటులో పెప్పర్ స్ప్రే వదిలితే గాయాల పాలైన తెలంగాణ బిల్లు కోసం పోరాడిన పొన్నంను గుళ్ళు దేవుళ్ళు అని ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకొని బండి సంజయ్ విమర్శించడం హాస్యస్పదమని విమర్శించారు. ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను పరిష్కరించే పొన్నం విమర్శించే ముందు బండి సంజయ్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించిన నా నేస్తం ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు శ్రీవేరి జయంతి పూర్ణచంద్రాల వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఎలిగేడు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు పండ్లు,నోట్ బుక్స్,పెన్నులను అందించి విద్యార్థుల మధ్య వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య వార్షికోత్సవ జరుపుకోవడం మాకు ఆనందంగా ఉందని శ్రీ వైరి జయంతి పూర్ణచంద్ర దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దేవేంద్రరావుతో పాటు నా నేస్తం ట్రస్ట్ సభ్యులు దేవసాని శ్రీనివాస్,వీరగోని లక్ష్మినారాయణ,కట్ల సత్యం,మల్లేశం,అశోక్,రంగు రాములు,రమేష్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**– కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్**

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

అన్ని రంగాలలో రాణించాలని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నమూనాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మధ్నాహ్న భోజనం వడ్డించి భోజనాన్ని సహపంక్తి చేశారు. ఈ ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

